## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 106 మంగళవారం, జులై 23, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8 వెల: రూ.2







## విన్నపాలు వినవలె

**'మూసీ అభివృద్ధి'కి రూ.10 వేల కోట్లు కేటాయించండి**

**ఈసారైనా జల్ జీవన్ మిషన్ నిధులు ఇవ్వండి**

**గ్యాస్ సబ్సిడీని ముందుగానే చెల్లించే అవకాశం కల్పించండి**

**పౌరసరఫరాల శాఖ బకాయిలు వెంటనే విడుదల చేయండి**

**కేంద్ర మంత్రులకు సీఎం రేవంత్‌రెడ్డి వినతి**



## నేటి నుంచి అసెంబ్లీ

**సంతాప తీర్మానాల తర్వాత సభ వాయిదా**

**బీఏసీ భేటీలో సమావేశాల ఎజెండా ఖరారు**

**25న ఉభయ సభల్లో రాష్ట్ర 2024-25 వార్షిక బడ్జెట్**

**ఉదయం బడ్జెట్‌ను ఆమోదించనున్న కేబినెట్**

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర శాసనసభ మూడో విడత సమావేశాలు ఈ నెల 23న ఉదయం 11 గంటలకు ప్రారంభం కానున్నాయి. శాసనమండలి సమావేశాలు ఈ నెల 24న ఉదయం 10 గంటలకు మొదలవుతాయి. అసెంబ్లీ సమావేశాలు ఆగస్టు 3వ తేదీ వరకు కొనసాగే అవకాశం ఉంది. తొలిరోజు మంగళవారం ఉదయం స్పీకర్ ప్రసాద్‌కుమార్ అధ్యక్షతన సభ ప్రారంభమైన వెంటనే ఈ ఏడాది ఫిబ్రవరి 23న రోడ్డు ప్రమాదంలో మరణించిన దివంగత ఎమ్మెల్యే లాస్య నందిత మరణం పట్ల సభ సంతాపం ప్రకటించనుంది. ఈ సంతాప తీర్మానాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రవేశపెడతారు. అలాగే ఇటీవలి కాలంలో మరణించిన పలువురు మాజీ ఎమ్మెల్యేలకు కూడా నివాళులర్పించనుంది. అనంతరం సభను 24వ తేదీ ఉదయం 10 గంటలకు వాయిదా వేస్తారు. తర్వాత స్పీకర్ ప్రసాద్‌కుమార్ అధ్యక్షతన ఆయన ఛాంబర్‌లో బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బీఏసీ) సమావేశం జరుగుతుంది. ఈ భేటీలో సభ ఎజెండా, సమావేశాలు ఎన్ని రోజులు జరిగేదీ ఖరారు చేయనున్నారు. 24న రైతు రుణమాఫీ అంశంపై శాసనసభలో స్వల్పకాలిక చర్చ జరిగే అవకాశముందని సమాచారం. ఇక 25న శాసనసభలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, శాసనమండలిలో శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు 2024%-%25 వార్షిక బడ్జెట్‌ను ప్రవేశ పెడతారు. 26న సమావేశాలకు విరామం ప్రకటిస్తారు. 27న బడ్జెట్ ప్రసంగంపై చర్చ ప్రారంభం అవుతుంది. బోనాల పండుగ నేపథ్యంలో 28, 29 తేదీల్లో మళ్లీ విరామం అనంతరం, ఈ నెల 30 నుంచి సమావేశాలు తిరిగి ప్రారంభమవుతాయి. ఈ సమావేశాల్లో స్కిల్స్ యూనివర్సిటీతో పాటు పలు ప్రభుత్వ బిల్లులు సభ ముందుకు రానున్నాయి. 25న మంత్రివర్గ భేటీ: అసెంబ్లీలో ఈ నెల 25న రాష్ట్ర వార్షిక బడ్జెట్ ప్రవేశ పెడుతున్న నేపథ్యంలో


(మిగతా 2వ పేజీలో)


**పరీవాహక ప్రాంతంలో విస్తారంగా కురుస్తున్న వానలు, పోటెత్తుతున్న ఉప నదులు కలసి దిగువ గోదావరి ఉగ్రరూపం దాల్చుతోంది. గోదావరిలో ప్రాణహిత కలిసే కాళేశ్వరం నుంచి ధవళేశ్వరం బరాజ్ వరకు ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తోంది. ఎగువ గోదావరిలో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు స్వల్పంగా 20 వేల క్యూసెక్కుల వరద మాత్రమే వస్తోంది. అయితే దాని దిగువన ప్రాణహిత, ఇంద్రావతి, శబరి, సీలేరు, తాలిపేరు, పెద్దవాగు, కిన్నెరసాని ఉప నదులు, వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. మేడిగడ్డ (లక్ష్మి) బరాజ్‌కు 9,54,130 క్యూసెక్కుల వరద వస్తుండటంతో.. కాళేశ్వరం వద్ద మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేశారు.**



# ఉగ్ర గోదావరి

పోటెత్తుతున్న ప్రాణహిత,ఇంద్రావతి, సీలేరు, తాలిపేరు,కిన్నెరసాని, శబరి ఉప నదులు

భద్రాచలం వద్ద 50.20 అడుగులు దాటిన నీటి మట్టం.. రెండో ప్రమాద హెచ్చరిక జారీ

నేడు వరద మరింత పెరిగే అవకాశం..

భద్రాచలం వద్దకు వచ్చేసరికి గోదావరి ఉగ్ర రూపం దాల్చు తోంది. సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు నీటిమట్టం 48 అడుగులకు చేరడంతో రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. అర్ధరాత్రి 12 గంటల సమయంలో 50.20 అడుగుల నీటిమట్టంతో 13 లక్షల క్యూసెక్కులకుపైగా వరద కొనసాగుతోంది. భద్రాచలం నుంచి వెళ్తున్న నీరంతా పోలవరం, ధవళేశ్వరం మీదుగా సముద్రంలోకి వెళ్లిపోతోంది. మధ్య గోదావరి సబ్ బేసిన్‌తోపాటు ఛత్తీస్‌గఢ్, ఒడిశాలలో సోమవారం విస్తారంగా వర్షాలు కురిశాయి. ఆ నీళ్లన్నీ గోదావరిలోకి చేరేందుకు ఒక రోజు పడుతుంది. దీంతో మంగళవారం కాళేశ్వరం నుంచి ధవళేశ్వరం వరకూ గోదావరిలో ప్రవాహం ప్రమాదకర స్థాయికి చేరవచ్చని కేంద్ర జలసంఘం (సీడబ్ల్యూసీ) అంచనా వేసింది. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించింది. భద్రాచలం వద్ద వరద 53 అడుగులకు చేరితే మూడో ప్రమాద హెచ్చరిక


(మిగతా 2వ పేజీలో)




## ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించండి: వైఎస్ జగన్

**హత్యా రాజకీయాలకు నిరసనగా సభ నుంచి వైఎస్సార్‌సీపీ సభ్యుల వాకౌట్**

**రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి అత్యంత దారుణం**

**దౌర్జన్యాలు, హత్యా రాజకీయాలు రాజ్యమేలుతున్నాయి**

**హత్యాకాండపై అసెంబ్లీలో నిరసన గళం వినిపించిన ప్రతిపక్షం**

**నల్ల కండువాలతో ఉభయ సభల సమావేశానికి హాజరైన పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు**

## అసెంబ్లీకి వెళ్లనున్న కేసీఆర్

**బడ్జెట్ సమావేశాలకు హాజరుకానున్న బీఆర్ఎస్ అధినేత**



హైదరాబాద్: తుంటి ఎముక సర్జరీ నుంచి పూర్తిగా కోలుకొనేందుకు గత రెండు విడతల అసెంబ్లీ సమావేశాలకు దూరంగా ఉన్న బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కె. చంద్రశేఖర్‌రావు తాజాగా జరగనున్న బడ్జెట్ సమావేశాలకు హాజరుకానున్నారు. ఈ నెల 25న శాసనసభలో బడ్జెట్ ప్రవేశపెట్టనుండటంతో ప్రతిపక్ష నేత హోదాలో కేసీఆర్ తొలిసారిగా అసెంబ్లీలో


(మిగతా 2వ పేజీలో)




## మన మంచే మన బ్రాండ్!

**దానిని అందరూ కాపాడండి.. గెలిపించిన ప్రజల ఆకాంక్షలేమిటో తెలుసుకోండి**

**ఇసుకలో రాజకీయ జోక్యం వద్దు.. ప్రతీకార రాజకీయాలు వద్దే వద్దు**

**కూటమి ఎమ్మెల్యేలకు చంద్రబాబు హితవు.. జగన్ ఇంకా సీఎం అనుకుంటున్నారు**

**సభలో తీరు అభ్యంతరకరం: పవన్.. నామినేటెడ్ పదవుల్లో మిత్రపక్షాలకూ అవకాశం ఇవ్వాలి: నాదెండ్ల మనోహర్.. 'వరద' సాయం పెంచాలి: ఎమ్మెల్యేలు**

అమరావతి, జూలై 22 : "కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచి ఒక్కటే మన బ్రాండ్‌గా ప్రజల హృదయాల్లో నిలవాలి. రాజకీయ ప్రతీకారాలు, కక్ష సాధింపులు, దాడులు మనం చేస్తున్న మంచిని కప్పివేయకుండా చూసుకోండి" అని సీఎం చంద్రబాబు కూటమి పార్టీల మంత్రులు, ఎమ్మెల్యేలకు సూచించారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సోమవారం మధ్యాహ్నం ఆయన అసెంబ్లీ కమిటీ హాల్లో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "సామాజిక పింఛన్‌ను మొదటి నెలలోనే రూ.వెయ్యి పెంచి రూ.4 వేలు చేశాం. గత 3 నెలల బకాయిలు కలిపి ఒకేసారి రూ.ఏడు వేలిచ్చాం. దివ్యాంగుల పింఛను పెంచాం. ఉచిత ఇసుక తెచ్చి దోపిడీ లేకుండా చేశాం. మన నిర్ణయాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారు. ఇవి


(మిగతా 2వ పేజీలో)



# విన్నపాలు వినవలె

న్యూఢిల్లీ: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం ఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులతో వేర్వేరుగా భేటీ అయ్యారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి సహా రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలను వారి దృష్టికి తీసుకొచ్చారు. నిధులు విడుదల చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రులు సీఆర్ పాటిల్, హర్‌దీప్ సింగ్ పూరి, ప్రల్హాద్ జోషిలతో సీఎం సమావేశమయ్యారు.

**మూసీ సుందరీకరణపై రాష్ట్ర సర్కారు దృష్టి**

మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధికి జాతీయ నదీ పరిరక్షణ ప్రణాళిక కింద మొత్తం రూ.10 వేల కోట్లు కేటాయించాలని కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌ను ముఖ్యమంత్రి కోరారు. హైదరాబాద్ నగరంలో 55 కిలోమీటర్ల మేర ప్రవహిస్తున్న మూసీ నదిని దేశంలో మరెక్కడా లేని విధంగా తీర్చిదిద్దడంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టిందని తెలిపారు.



## ఉగ్ర గోదావరి

జారీ చేస్తారు. ప్రవాహం ఇలాగే కొనసాగితే మంగళవారం ఉదయానికల్లా మూడో ప్రమాద హెచ్చరిక స్థాయికి చేరుకునే అవకాశం ఉందని భావిస్తున్నారు.

**ముంపు ప్రాంతాల్లో మంత్రి సీతక్క పర్యటన**

ములుగు జిల్లాలోని వరద ముంపు ప్రాంతాల్లో మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) సోమవారం పర్యటించారు. ఏటూరునాగారం మండలంలోని ముల్లకట్ట బ్రిడ్జి వద్ద గోదావరి నది, సామాజిక ఆస్పత్రిని, పలు వరద ప్రాంతాలను పరిశీలించారు. స్థానికులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు.



# నేటి నుంచి అసెంబ్లీ

అదే రోజు ఉదయం 9 గంటలకు మీటింగ్ హాల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కేబినెట్ భేటీ జరగనుంది. ఈ భేటీలో బడ్జెట్ ప్రతిపాదనలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలపనుంది.

**ఇప్పటివరకు రెండు విడతలు**

గత ఏడాది డిసెంబర్ మొదటి వారంలో రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరింది. తొలి విడత సమావేశాలు డిసెంబర్ 9 నుంచి 21వ తేదీ వరకు 6 రోజుల పాటు, రెండో విడత ఫిబ్రవరి 9 నుంచి 17 తేదీల నడుమ 8 రోజుల పాటు జరిగాయి. తొలి విడత సమావేశాల్లో నూతన ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం, స్పీకర్ ఎన్నిక జరిగింది. గవర్నర్ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించారు. రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేతపత్రం ప్రకటించింది. ఇక ఫిబ్రవరిలో జరిగిన రెండో విడత సమావేశాల్లో 2024%-% 25 ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టడంతో పాటు సాగునీటి వనరులపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేసింది.

# అసెంబ్లీకి వెళ్లనున్న కేసీఆర్



అడుగుపెట్టనున్నారు. సమావేశాల ప్రారంభానికి ముందు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు శాసనసభ ఎదురుగా ఉన్న గన్‌పార్కులో నివాళులు అర్పించనున్నారు. మరోవైపు పార్టీ మారిన తమ శాసనసభ్యులపై అనర్హత వేటు వేయాలని అసెంబ్లీ వేదికగా ప్రశ్నించేందుకు బీఆర్ఎస్ సిద్ధమవుతోంది. అలాగే జాబ్ కేలండర్ కోసం ఉద్యమించిన వారిపై ప్రభుత్వ దమనకాండ, శాంతిభద్రతల నిర్వహణలో వైఫల్యం వంటి అంశాలపై ఈ సమావేశాల్లో గళం వినిపించనుంది. చేనేత కార్మికుల ఆత్మహత్యలపై ప్రభుత్వ నిర్లక్ష్యం, ఆరు గ్యారంటీల అమలు, రైతు రుణమాఫీ అమల్లో ఆంక్షల వల్ల రైతులకు జరుగుతున్న నష్టం తదితరాలను కూడా ప్రస్తావించనుంది. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో స్పీకర్ అధ్యక్షతన జరిగే బీఏసీ భేటీకి బీఆర్ఎస్ ప్రతినిధిగా మాజీ మంత్రి హరీశ్‌రావు హాజరుకానున్నారు.

**నేడు బీఆర్ఎస్ శాసనసభాపక్ష భేటీ...**

అసెంబ్లీ వాయిదా అనంతరం మంగళవారం ఒంటి గంటకు తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ శాసనసభాపక్ష భేటీ సమావేశం కానుంది. అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై పార్టీ శాసనసభాపక్ష నేత కేసీఆర్ ఈ భేటీలో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం చేయనున్నారు. మరోవైపు అసెంబ్లీ సమావేశాలు ముగిసేలోగా మేడిగడ్డ బరాజ్‌ను బీఆర్ఎస్ ప్రతినిధి బృందం సందర్శించే అవకాశం ఉన్నట్లు సమాచారం.

# మన మంచే మన బ్రాండ్!



పక్కకు వెళ్లి.. వేరే విషయాలు వారి ముందుకు రాకుండా చూసుకోవాలి” అని చెప్పారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు బాగుండాలని, రాజకీయ ప్రతీకారాల జోలికి వెళ్లవద్దని తేల్చి చెప్పారు. ఇసుక వ్యవహారాల్లో ఎవరూ తలదూర్చవద్దన్నారు.

**జగన్ కుట్రలను ప్రజల్లోకి తీసుకెళ్లండి**

జగన్ తీరు మారలేదని, రాష్ట్రంపై బురద చల్లడానికి వెనకాడటం లేదని చంద్రబాబు ఘాటుగా వ్యాఖ్యానించారు. “వినుకొండలో ఇద్దరు వైసీపీ కార్యకర్తల మధ్య చాలాకాలంగా తగాదాలు ఉన్నాయి. వారిలో ఒకరు మరొకరిని హత్య చేశారు. జగన్ దానికి రాజకీయ రంగు పులమాలని విశ్వ ప్రయత్నం చేస్తున్నారు. వివేకానందరెడ్డి హత్యను టీడీపీ నేతల మీద రుద్దడానికి ఇదే తరహా ప్రయత్నం చేశారు. రాష్ట్రం ప్రశాంతంగా ఉన్నా ఘోరాలు జరిగిపోతున్నాయని, వందల హత్యలు జరుగుతున్నాయని బురద చల్లాలని చూస్తున్నారు. ఆయన హయాంలో అరాచకాలతో పెట్టుబడులు రాలేదు. ఇప్పుడు కూడా అప్రతిష్ఠ తెచ్చి పెట్టుబడులు, పరిశ్రమలు రాకుండా చేయాలని కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారు. ఈ కుట్రలపై చర్చ పెట్టాలి” అని పిలుపునిచ్చారు.

**వ్యవస్థ నాశనానికి ఇదే ఉదాహరణ**

మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో అగ్ని ప్రమాదం జరిగి ఫైళ్లు దగ్ధమైన ఘటనను కూడా ముఖ్యమంత్రి ప్రస్తావించారు. “రాత్రి 11.20కి జరిగింది. ప్రభుత్వ కార్యాలయంలో ఇలాంటి ఘటన జరిగితే వెంటనే మంటలు ఆర్పాలి. డాగ్ స్క్వాడ్‌ను రంగంలోకి దించి అనుమానితుల కోసం గాలించాలి. కానీ జరగలేదు. అధికారులు చాలా ఉదాశీనంగా స్పందించారు. గత ఐదేళ్లలో అధికార వ్యవస్థను ఎంత నాశనం చేశారో చెప్పడానికి ఇదే పెద్ద ఉదాహరణ. అందుకే దర్యాప్తునకు సీనియర్ అధికారులను పంపాను” అనిచెప్పారు.

**అందరికీ అవకాశాలు ఇవ్వండి: మనోహర్**

మూడు భాగస్వామ్య పక్షాల మధ్య రాజకీయ మైత్రి మరింత బలపడటానికి నామినేటెడ్ పదవుల్లో అందరికీ భాగస్వామ్యం కల్పించాలని మంత్రి నాదెండ్ల మనోహర్ విజ్ఞప్తి చేశారు. దానికి ఇబ్బందేమీ లేదని, ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల్లో మిత్రపక్షాల వారి పేర్లు కూడా ఇవ్వాలని చంద్రబాబు చెప్పారు. వరదల కారణంగా నాట్లు వేసిన రైతులు చాలా నష్టపోయారని, వారికి తాత్కాలిక సాయం ఎకరానికి రూ.వెయ్యి చొప్పున కాకుండా ఇన్‌పుట్ సబ్సిడీ కింద రూ.ఆరు వేలు ఇవ్వాలని నర్సాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ విజ్ఞప్తి చేశారు. పరిశీలిస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. వరదలపై ప్రస్తుత సమావేశాల్లో అరగంట చర్చ కూడా నిర్వహిద్దామన్నారు. ఇసుక సమస్యలను ఎమ్మెల్యేలు ప్రస్తావించారు. ప్రజల అవసరాలకు చాలినంత ఇసుక లభ్యం కావడం లేదని, దీంతో రేట్లు తగ్గడం లేదని ఎమ్మెల్యేలు బుచ్చయ్య చౌదరి, శ్రీనివాసరావు తదితరులు చెప్పారు. లోడింగ్, రవాణా చార్జీలు గోదావరి జిల్లాల్లో అధికంగా ఉన్నాయని, తూర్పు కలెక్టర్ తమ వద్ద ఉన్న ఇసుకను పశ్చిమ గోదావరి జిల్లాకు వెళ్లనీయడం లేదని మరో ఎమ్మెల్యే చెప్పారు. వరదల సీజన్‌లో ఈ ఇబ్బంది ఉంటుందని, తర్వాత రేవులన్నీ తెరిస్తే ఇసుక లభ్యత పెరిగి ధరలు తగ్గుతాయని చంద్రబాబు పేర్కొన్నారు. “ఆర్థిక సమస్య చాలా తీవ్రంగా ఉంది. కేంద్రం నుంచి కొంత ఆదుకోవాలని కోరాం. ఖజానా పూర్తిగా ఖాళీగా ఉంది. కానీ అత్యవసరమైన పనులు ఆపలేం. రోడ్ల పరిస్థితి ఘోరంగా ఉంది. ముందు వాటిని బాగుచేయాలి. వాటి మరమ్మతులకు రూ.250 కోట్లు ఇవ్వాలని నిర్ణయించాం. చాలకపోతే మరో రూ.500 కోట్లయినా ఇస్తాం’ అని వివరించారు. ఢిల్లీలో జగన్ ఎన్ని విన్యాసాలు చేసినా అతనిని పట్టించుకొనే పరిస్థితి లేదని బీజేపీ నేత, మంత్రి సత్యకుమార్ అన్నారు.

**జగన్‌కు తత్వం బోధపడలేదు: పవన్**

అసెంబ్లీ సమావేశాలకు వచ్చిన సమయంలో వైసీపీ సభ్యుల తీరు అసహ్యం కలిగిస్తోందని ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ వ్యాఖ్యానించారు. “జగన్‌కు ఇంకా తత్వం బోధపడలేదు. నెల రోజుల్లోనే ప్రభుత్వంపై యుద్ధం చేయాలని అనుకుంటున్నారు. సభలోకి వచ్చే ముందు పోలీసులతో గొడవ, సభ లోపల గవర్నర్ ప్రసంగానికి అడ్డుపడమని ఎమ్మెల్యేలను రెచ్చగొట్టడం ఆయన అహంకారానికి నిదర్శనం. ఎల్లకాలం తానే ముఖ్యమంత్రిగా ఉంటానన్న భ్రమ నుంచి ప్రజలు బయట పడేసినా ఆయన ఇంకా ఆ భ్రమలోనే ఉన్నట్లు అనిపిస్తోంది” అని వ్యాఖ్యానించారు. రాష్ట్రాభివృద్ధికి సీఎం చంద్రబాబు తీసుకుంటున్న నిర్ణయాలకు తమ పూర్తి మద్దతు ఉంటుందని ఆయన ప్రకటించారు.

# ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించండి: వైఎస్ జగన్



అమరావతి: కూటమి సర్కారు హత్యా రాజకీయాలపై శాసనసభ సాక్షిగా ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీ నిగ్గదీసింది. ప్రజాస్వామ్యాన్ని పరిరుక్షించాలని సోమవారం అసెంబ్లీ వేదిక నిరసన గళం విప్పింది. ఈ ప్రభుత్వ పాలనలో రాష్ట్రయిలో శాంతి భద్రతలు క్షీణించాయని ధ్వజమెత్తింది. దౌర్జున్యాలు, హత్యా రాజకీయాలు నశించాలని ఎలుగెత్తింది. కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక రాష్ట్రంలో యథేచ్ఛుగా జరుగుతున్న హత్యలు, అత్యాచురాలు, హింసాత్మక ఘటునలపై వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీులు ఆందోళన నిర్వహించారు. రాష్ట్రంలో శాంతి భద్రతల దారుణ వైఫల్యానికి నిరసనగా మెడలో నల్ల కండువాలు ధరించి ఉభయ సభల సంయుక్త సమావేశానికి హాజరుయ్యాబురు. టీడీపీ మూకల హింసకు నిరసనగా ప్లకార్డుులును ప్రదర్శిస్తూ ర్యాలీగా ఉదయం అసెంబ్లీలోకి ప్రవేశించారు.

**హత్యా రాజకీయాలకు నిరసనగా వాకౌట్**

ఉభయ సభలనుద్దేశించి గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగాన్ని ప్రారంభిస్తున్న క్రమంలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వారి స్థానాల్లో నిలుచుని ప్లకార్డులు ప్రదర్శించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు కరువయ్యాయని, రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని, సేవ్ డెమోక్రసీ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. వీరి నిరసనల మధ్యనే గవర్నర్ తన ప్రసంగాన్ని కొనసాగించారు. అనంతరం విపక్ష ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు స్పీకర్ పోడియం వద్దకు వెళ్లారు. పోడియం ముందు ఫ్లోర్ వద్దకు చేరుకుని నినాదాలు చేశారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని కోరుతూ హత్యా రాజకీయాలకు నిరసనగా సభ నుంచి వాకౌట్ చేశారు.

**రెడ్ బుక్‌దే రాజ్యం..**

వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రదర్శించిన ప్లకార్డులు రాష్ట్రంలో నెలకొన్న తాజా పరిస్థితులకు అద్దం పట్టాయి. కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక వైఎస్సార్‌సీపీ కార్యాలయాల కూల్చివేతలు, హత్యలు, అత్యాచారాలు, వైఎస్సార్‌సీపీ నేతల ఆస్తుల విధ్వంసం తదితర హింసాత్మక ఘటనలకు సంబంధించిన ఫోటోలను ప్లకార్డుల్లో ప్రదర్శించారు. వినుకొండలో నడి రోడ్డుమీద వైఎస్సార్‌సీపీ కార్యకర్త రషీద్‌ను టీడీపీకి చెందిన జిలానీ కిరాతకంగా హత్య చేసిన ఘటనకు సీఎం చంద్రబాబుదే బాధ్యతని ప్లకార్డులు ప్రదర్శించారు. రాష్ట్రంలో రాజ్యాంగం కనిపించడం లేదని, రెడ్ బుక్ రాజ్యమేలుతోందని నినదించారు.

**పోలీసుల అతిపై వైఎస్ జగన్ ఆగ్రహం**

శాసనసభ గేటు వద్ద సోమవారం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అడ్డుకుని పోలీసులు ప్లకార్డులు లాక్కుని చించివేయడంపై వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలని అడ్డుకునే అధికారం మీకు ఎవరిచ్చారు? ప్లకార్డులు లాక్కుని చించేసే అధికారం ఎవరు ఇచ్చారు? అని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని, శాంతి భద్రతలు మచ్చుకైనా కనిపించడం లేదని ధ్వజమెత్తారు. చట్టప్రకారం పని చేసి శాంతి భద్రతలను పరిరక్షించాలని పోలీసులకు సూచించారు. పోలీసుల జులుం ఎల్లకాలం చెల్లబోదని, ఈ విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని హితవు పలికారు. ‘మీ టోపీపై మూడు సింహాలు ఉన్నది అధికారంలో ఉన్న వారికి సెల్యూట్ కొట్టడానికి కాదు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడానికి..’ అని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల నుంచి ప్లకార్డులు లాక్కుని చించి వేసిన పోలీసు అధికారినుద్దేశించి పేర్కొన్నారు. వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేయడంతో పోలీసులు వెనక్కి తగ్గారు. ఇంతలో ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించే సమయం ఆసన్నమవడంతో వైఎస్సార్‌సీపీ సభ్యులను అసెంబ్లీ ప్రాంగణంలోకి పోలీసులు అనుమతించారు. చివరిలో వైఎస్ జగన్ అసెంబ్లీ ప్రాంగణంలోకి అడుగుపెట్టారు. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సాగిస్తున్న హత్యా రాజకీయాలు, అరాచకపాలన, దారుణకాండను నిరసిస్తూ వైఎస్సార్‌సీపీ సభ్యులతో కలిసి మెడలో నల్లకండువా ధరించి అసెంబ్లీ వరకూ వైఎస్ జగన్ నిరసన ప్రదర్శన నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ కార్యకర్త రషీద్‌ను వినుకొండలో నడిరోడ్డుపై టీడీపీ కార్యకర్త హత్య చేసిన ఫోటోలతోపాటు రాష్ట్రంలో టీడీపీ కూటమి అరాచకాలను ప్రతిబింబించే ఫోటోలతో ప్లకార్డులను ప్రదర్శించారు. ‘సేవ్ డెమోక్రసీ.. హత్యా రాజకీయాలు నశించాలి.. వియ్ వాంట్ జస్టిస్’ అని నినాదాలు చేస్తూ ర్యాలీగా అసెంబ్లీ గేటు వద్దకు చేరుకున్నారు.

# ‘బ్రహ్మపుత్ర’లో భారీ అగ్ని ప్రమాదం

## పూర్తిగా పక్కకు ఒరిగిపోయిన యుద్ధ నౌక



ముంబై/న్యూఢిల్లీ: ముంబై డాక్ యార్డులో మరమ్మతుల కోసం ఉన్న ఐఎన్ఎస్ బ్రహ్మపుత్ర నౌకలో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఘటనతో యుద్ధ నౌక పూర్తిగా ఒక పక్కకు ఒరిగిపోగా ఒక నావికుడు గల్లంతయ్యారని నేవీ ఒక ప్రకటనలో తెలిపింది. ముంబై డాక్‌యార్డులో రీఫిట్ పనులు జరుగుతున్న మల్టీరోల్ ఫ్రిగేట్ ఐఎన్ఎస్ బ్రహ్మపుత్రలో ఆదివారం సాయంత్రం అగ్ని ప్రమాదం చోటుచేసుకుందని నేవీ తెలిపింది. సోమవారం ఉదయం కల్లా మంటలను పూర్తిగా అదుపులోకి తెచ్చామని వివరించింది. అయితే, మధ్యాహ్నం నుంచి యుద్ధ నౌక పక్కకు ఒరిగిపోవడం మొదలైందని, నిటారుగా సరైన స్థితిలో ఉంచేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదని వివరించింది. ప్రస్తుతం బ్రహ్మపుత్ర పూర్తిగా పక్కకు ఒరిగి ఉందని తెలిపింది. ప్రమాదంపై విచారణ జరుగుతోందని, గల్లంతైన ఒక జూనియర్ నావికుడి కోసం గాలింపు చేపట్టామని తెలిపింది. దేశీయంగా మొదటిసారిగా రూపొందిన బ్రహ్మపుత్ర క్లాస్‌కు చెందిన గైడెడ్ మిస్సైల్ ఫ్రిగేట్ ఇది. 2000 ఏప్రిల్ నుంచి విధుల్లో ఉన్న ఈ షిప్‌పై 40 మంది అధికారులు, 330 మంది నావికులు విధుల్లో ఉంటారు.

# యాక్షన్ డ్రామాలు ఆపి పనులు చేయండి

## అగ్ని ప్రమాద బాధితులను ఆదుకోకుంటే తీవ్ర పరిణామాలు తప్పవు

## బాధితులకు ఎమ్మెల్యే జీతం నుంచి ఆర్థిక సాయం

## వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని పనులన్నీ పూర్తి చేయండి

## హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



జనసముద్రం న్యూస్ ప్రతినిధి కరీంనగర్ జులై 22:హుజురాబాద్ నడిబొడ్డున ఉన్న చిరు వ్యాపారుల షాపులు అగ్ని ప్రమాదంలో 31 షాపులు దగ్ధమై రోజులు గడుస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, యాక్షన్ డ్రామాలు ఆపి వారికి నష్టపరిహారాన్ని అందించాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం హుజురాబాద్ లోని పాపారావు బొంద వద్ద చిరు వ్యాపారులకు ఆర్థిక సాయం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడారు. హుజురాబాద్ నడిబొడ్డున షార్ట్ సర్క్యూట్ జరిగి 30 షాపులకు అగ్నిప్రమాదంలో చిరు వ్యాపారుల షాపులు దగ్ధం కావడం బాధాకరమన్నారు. చిరు వ్యాపారుల జీవనాధారమైన షాపులు దగ్ధమైన విషయం తెలిసి గుండె బరువు ఎక్కిందని అన్నారు. ప్రమాదం జరిగినప్పుడు వచ్చి వారికి ఏదైతే మాట ఇచ్చాను దాని ప్రకారమే నా జీతంలో నుంచి ఒక్కో షాపుకు పదివేల చొప్పున 3 లక్షల పదివేల ఇచ్చానని, పునర్నిర్మాణం కోసం కూడా లక్ష రూపాయలు అందించానన్నారు. వ్యాపారుల కుటుంబాలు బాగుండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. ఇంత పెద్ద మొత్తంలో అగ్ని ప్రమాదం జరిగిన ప్రభుత్వం స్పందించలేదని కనీసం మంత్రి కూడా ఇటువైపు తొంగి చూడకపోవడం సిగ్గుచేటు అన్నారు. చిరు వ్యాపారులపై ప్రభుత్వానికి ఇంత చిన్నచూపు ఎందుకని అసలు ప్రభుత్వం ఉన్నట్టా లేనట్టా అని ఆయన ప్రశ్నించారు. అగ్ని ప్రమాదం జరిగి ఇన్ని రోజులు గడిచిన ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదో అర్థం కావడం లేదన్నారు. అగ్ని ప్రమాదం జరిగిన విషయాన్ని తెలుసుకున్న వెంటనే ప్రభుత్వ అధికారుల అందరితో వచ్చి ప్రమాదం జరిగిన తీరుతోపాటు ఆస్తి నష్టాన్ని అంచనా వేయాలని చెప్పినప్పటికీ ఇప్పటివరకు ప్రభుత్వం సాయం ఎందుకు అందించడం లేదు చెప్పాలని అన్నారు. అగ్ని ప్రమాదంలో దగ్ధమైన షాపులు అన్నిటికీ ప్రభుత్వం లక్ష రూపాయల నష్టపరిహారాన్ని చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. దీంతోపాటు పాపారావు బొందపై క్లియరెన్స్ తీసుకొని వాళ్లకు పర్మినెంట్ షెటర్లు వేయాలని ఆయన అన్నారు. ప్రభుత్వం యాక్షన్ చేయడం బంద్ చేసి పనిచేయడం నేర్చుకోవాలని ఆయన అన్నారు. చిరు వ్యాపారుల నష్టపరిహారంపై ప్రభుత్వం స్పందించకపోతే అసెంబ్లీ సెషన్ వారికి ఆగుతానని అప్పటి వరకు కూడా ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీలు ఇచ్చి వారికి సాయం అందించకపోతే తర్వాత ప్రభుత్వం పై తీవ్ర పరిణామాలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. అలాగే గత మూడు రోజులుగా హుజురాబాద్ నియోజకవర్గం లో ఏడతెరిపి లేకుండా వర్షాలు కురియడంతో నియోజకవర్గంలోని వీణవంక మండలం





మామిడాలపల్లి ఆమ్లెట్ గ్రామమైన గొల్లపల్లిలోని బ్రిడ్జ్ పూర్తిగా పాడైపోయిందని, దీంతో రాకపోకలు కూడా నిలిచిపోయాయని వెంటనే దాన్ని మరమ్మత్తులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. మాచనపల్లి గ్రామంలో ఊరుకుంట చెరువు తెగిపోయే ప్రమాదం ఉందని, చెరువు అవతల 1000 ఎకరాల భూమి ఉంటుందని వెంటనే మరమ్మత్తులు చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. అదేవిధంగా పెద్ద పాపయ్య పల్లి ఎల్లమ్మ చెరువు కూడా నీరు ఎక్కువ పోతుందని కట్టతెగే ప్రమాదం ఉందని వెంటనే వీటన్నిటి పనులు పూర్తి చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు. హుజురాబాద్ లోని బూడిద జంగాల కాలనీ మొత్తం వర్షాలతో అతలాకుతలమైందని వారికి ప్రభుత్వం తరఫున ఆర్థిక సాయం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ చైర్పర్సన్ గందె రాధిక శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, ఎంపీపీ రాణి సురేందర్ రెడ్డి, కౌన్సిలర్లు ప్రతాప తిరుమల్ రెడ్డి, కేశిరెడ్డి లావణ్య, నరసింహారెడ్డి, మొలుగు సృజన పూర్ణచందర్, రమాదేవి, అపరాధ ముత్యం రాజు, ప్రతాప మంజూల కృష్ణ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద వాగు ప్రాజెక్ట్ నిర్వాసితులను అన్ని విధాలా ఆదుకుంటాం

జనసముద్రం న్యూస్ అశ్వరావుపేట. రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణం, సమాచార, పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డిస్థానిక శాసనసభ్యులుజారె ఆదినారాయణఇటీవల కురిసిన భారీ వర్షాల వలన అశ్వారావుపేట మండలం, గుమ్మడివల్లి పెద్దవాగు ప్రాజెక్టు అధిక వరద ప్రభావంతో తెగిపోవడం జరిగింది. ఈరోజు సంబంధిత అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులతో కలసి పర్యటించిన రాష్ట్రమంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి మరియు స్థానిక శాసనసభ్యులు తెగిపోయిన ప్రాజెక్టును ముంపు ప్రాంతాలను పరిశీలించి, వరద ముంపు బాధితులను స్వయంగా కలుసుకొని పరామర్శించి అండగా నిలబడతామని హామీ ఇచ్చారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తుఫాన్ కారణంగా ఔట్ ఫ్లో కంటే ఇన్ ఫ్లో అధికంగా ఒకేసారి వచ్చినందువలన ప్రాజెక్ట్ గేట్లు ఎత్తినా సరే నీటి ప్రభావం ఎక్కువై తెగిపోవడం జరిగినదని తెలిపారు. అదేవిధంగా త్వరలోనే ప్రాజెక్టును అత్యంత నాణ్యతతో నిపుణుల పర్యవేక్షణలో శాశ్వత మరమ్మత్తులు చేయించి ఆయకట్టు రైతులకు పూర్తి వినియోగంలోకి తీసుకొస్తామని తెలియజేశారు. అలాగే రైతులనుద్దేశించి మాట్లాడుతూ ఇసుక మేటలు వేసిన వ్యవసాయ భూములలో ఇసుక మేటలు తొలగించి రైతులను ఆదుకొని అండగా నిలబడాలని అధికారులను ఆదేశించారు. అలాగే నష్టపోయిన ప్రతి రైతుకు భూమి పాస్ బుక్ తో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి నష్టపరిహారం అందిస్తామని తెలియజేశారు. వరద ప్రవాహంలో మరణించిన పశువులకు కూడా పరిహారం అందిస్తామని, ఇప్పుడు వ్యవసాయం చేసే ప్రతి రైతుకు వారు ఏ పంట వేసుకున్న ఆ విత్తనాలను ఉచితంగా అందిస్తామని



తెలిపారు, అలాగే వరద ప్రవాహంలో ఇల్లు కోల్పోయిన ప్రతి ఒక్కరిని ఆదుకుంటామని వరద ప్రమాద నిర్వాసితులకు ప్రభుత్వం త్వరలో ఇచ్చే ఇండ్ల కంటే ప్రత్యేకంగా అదనంగా ఇండ్లు మంజూరు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోసీనియర్ కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్. మొగళ్ళపు చెన్నకేశవరావు. జూపల్లి ప్రమోద్. బత్తుల అంజి. తుమ్మ రాంబాబు.చిన్న శెట్టి యుగంధర్. ఆకుల శ్రీను. మిండ హరిబాబు. చిన్నంశెట్టి సత్యనారాయణ.పాల్గొన్నారు.

# సీతారామ ప్రాజెక్ట్ సత్వరమే పూర్తి చేయాలి

## తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు

## ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ

కామేపల్లి జన సముద్రం జులై 22:- సీతారామ ప్రాజెక్ట్ సత్వరమే పూర్తి చేయాలి అని,భూ నిర్వాసితులకు ప్రస్తుత బహిరంగ మార్కెట్ ధర ప్రకారం పరిహారం అందించాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ డిమాండ్ చేశారు.సోమవారం కామేపల్లి మండల కేంద్రము లో గుండా బిక్షం రెడ్డి భవన్ లో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు వజ్జా రామారావు అధ్యక్షతన జరిగిన కామేపల్లి కారేపల్లి మండలాల రైతు సంఘం సంయుక్త సమావేశంలో రాంబాబు, కృష్ణ మాట్లాడుతూ 2005 డిసెంబర్ 31 న శంఖుస్థాపన జరిగిన దుమ్ముగూడెం ప్రాజెక్ట్ 20 సంవత్సరాల కాలంలో పూర్తి చేయకపోవడం ప్రభుత్వాలు వైఫల్యం అన్నారు దుమ్ముగూడెం ప్రాజెక్ట్ పేర్లు మార్పిడి తప్ప సాగునీరు అందించిన పరిస్థితి లేదని రోళ్లపాడు అనుసంధానం ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 7 లక్షల ఎకరాల భూమి కి సాగునీరు అందించే ప్రాజెక్టు తగినన్ని నిధులు కేటాయింపు లేకపోవడంతో పూర్తి కాలేదని అన్నారు.పాప కోలు గుట్టల ప్రాంతంలో ప్రధాన కాలువలు నిర్మాణం ఆగిపోయింది, తక్షణమే ప్రధాన కాలువలు పనులు ప్రారంభం చేయాలని డిమాండ్ చేశారు.సీతారామ ప్రాజెక్ట్ భూ నిర్వాసితులకు ప్రస్తుత బహిరంగ మార్కెట్ ధర ప్రకారం పరిహారం అందించాలి అని కోరారు. తాత్కాలిక ప్రయోజనాల కోసం కాకుండా ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికి అవసరమైన పద్దతి లో సీతారామ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి



చేయాలి అని డిమాండ్ చేశారు .ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చింత నిప్పు చలపతిరావు, రైతు సంఘం సీనియర్ నాయకులు ఇంజం నాగభూషణం, రైతు సంఘం కామేపల్లి మండల అధ్యక్షులు రాయల సత్యనారాయణ, కార్యదర్శి సకినల శ్రీనివాసరావు, సిపిఎం కారేపల్లి మండల కార్యదర్శి కుందనపల్లి నరేంద్ర, కామేపల్లి మండల కార్యదర్శి అంబటి శ్రీనివాసరెడ్డి, భూ నిర్వాసితుల సంఘం నాయకులు వెంకన్న, రామనాథం తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ గురుకుల బాలికల పాఠశాలనీ సందర్శించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి





జనసుముద్రంభువనగిరి యాదద్రి జిల్లా ప్రతినిధి,,:ఏచౌటుప్పల పట్టణ కేంద్రంలోని 20వ బంగారుగడ్డలో ఉన్న తెలంగాణ బాలికల గురుకుల పాఠశాల మరియు కళాశాలను మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు అధ్యక్షతన సందర్శించారు మునుగోడు అభివృద్ధి ప్రధాత కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పాఠశాలను మొత్తం తిరిగి విద్యార్థులకు ఉన్నటువంటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలకి కావలసినటువంటిమౌలిక వసతులు కల్పించడంలో కృషి చేస్తానని చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వం మాటిస్తే తప్పదు ఈ గురుకుల పాఠశాలనీ తెలంగాణ రాష్ట్రంలోని నెంబర్ వన్ స్థానంలో ఉండే విధంగా అభివృద్ధి చేస్తామని అన్నారు. 11,ఎకరాలలో ఉన్నటువంటి ఈ పాఠశాలని విద్యార్థులకు వెసులుబాటుగా ఉండే విధంగా తరగతి గదులను ఏర్పాటు చేసి విద్యార్థులకు ఎలాంటి సమస్య తలెత్తకుండా ఈ పాఠశాలను అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు.





## దాశరథి జన్మదినం పురస్కరించుకొని మొక్కలు నాటిన వాకర్స్

జనసముద్రం న్యూస్ ప్రతినిధి కరీంనగర్ జూలై 22:నా తెలంగాణ కోటి రతనాల వీణ అంటూ తెలంగాణ ప్రాశస్త్యాన్ని చాటిన తెలంగాణ అస్తిత్వం దాశరథి కృష్ణమాచార్య అని వారికి శత జయంతి సందర్భంగా హుజురాబాద్ వాకర్స్ అసోసియేషన్ నాయకులు ఘన నివాళులు అర్పించి ఈ సందర్భంగా హుజురాబాద్ హైస్కూల్ క్రీడా మైదానంలో మొక్కలు నాటారు. వారి కవిత్వాలు, రచనలు ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు.దాశరథి తన కలం నుండి తెలంగాణ కోట్లాది గొంతుకల పోరాట ధ్వనిని తన కవిత్వ మైక్ గా మార్చి నిజాం రాజు జన్మజన్మల బూజు అంటూ అగ్నిధారలు కురిపించారన్నారు. అనాదిగా సాగుతుంది అనంతుడి సంగ్రామం, అనాధుడికి ఆగర్భ శ్రీనాథుడికి అంటూ తెలంగాణ విముక్తి సాయుధ పోరాట కార్యాచరణలో పాలుపంచుకున్నారన్నారు. నేను తెలంగాణ బానిస సంకెళ్లు తెంపడానికి వెళ్తున్నాను నా వెంట రండి అంటూ దాశరథి తన నిబద్ధతను చాటుకున్నారనీ గుర్తు చేశారు. దాశరథి ఓ వైపు విప్లవాగ్నులను రగుల్చుతూనే సినీగీతాలను వెలివరించారని ఆయన సాహిత్యం ఉద్యమ పోరాటానికి స్ఫూర్తి అని వాకర్స్ అసోసియేషన్ నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ వాకర్స్ అసోసియేషన్ నాయకులు కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, రిటైర్డ్ పిడి కొన్నే రాజిరెడ్డి, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు వేల్పుల రత్నం, సాదుల రవీందర్ బాబు, బొడిగ మల్లయ్య, మక్కపల్లి రమేష్, తిరుణహరి రమేష్ కుమార్, బండ కిషన్ తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ఎంపీ వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిపిన ఎల్కతుర్తి మండల నాయకులు

ఎల్కతుర్తి జులై 22 ప్రజా ప్రతిభ న్యూస్

మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ ఆధ్వర్యంలో ఎల్కతుర్తి మండల కేంద్రంలోని మాజీ పార్లమెంట్ సభ్యులు శ్రీ బోయినపల్లి వినోద్ కుమార్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎల్కతుర్తి మండల నాయకులు ఈ సందర్భంగా పిట్టల మహేందర్ మాట్లాడుతూ ప్రజల క్షేమం కోసం అనుక్షణం పనిచేస్తూ తెలంగాణ ఉద్యమంలో కీలఖ పత్ర పోషించి నిస్వార్థంగా. పనిచేసిన మహా నాయకుడు వినోద్ కుమార్ అని అన్నారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ వైస్ చైర్మన్ శేషగిరి మాజీ ఎంపీపీ మేకల స్వప్న మాజీ వైస్ ఎంపీపీ తంగెడ నగేష్ రైల్వే బోర్డు సభ్యులు యేల్తూరీ స్వామి రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు పోరెడ్డి రవీందర్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ తంగెడ మహేందర్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోల్లే మహేందర్ బిఆర్ఎస్వి నియోజకవర్గం ఉపాధ్యక్షులు గోడిశాల వినయ్ గౌడ్ యూత్ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి ఎస్సీ సెల్ అధ్యక్షులు సాతురి శంకర్ వోడితల యువసేన అధ్యక్షులు చిట్టి గౌడ్ సీనియర్ నాయకులు గుండా ప్రతాప్ రెడ్డి మదన్మోహన్రావు వెంకటేష్ యాదవ్ జంగం రాజు శ్రీనివాస్ కొమురయ్య సాంబమూర్తి రాజకుమార్ బొల్లా శ్రీను సుమన్ మదర్ ప్రహ్లాద్ సాంబరాజు ఆర్కె తదితరులు పాల్గొన్నారు



## పాఠశాల ఆవరణలో వర్షపు నీరు పట్టించుకున్న నాధుడే కరువాయే

కామేపల్లి,జనసముద్రం, జులై 22 :సాతాని గూడెంపంచాయతీ పరిధిలోని సాతాన్ని గూడెం “యుపిఎస్” ప్రాథమిక పాఠశాలలో వర్షాలకు మురుగు నీరు చేరింది. రోజులు గడుస్తున్న కొద్దీ నిలిచిన నీటిలో క్రిమికీటకాలు పెరిగి దుర్గంధం వెదజల్లుతోంది. దీంతో పాఠశాలకు ఆ నీళ్లలోనే నడిచి వెళుతూ చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారు. చుట్టుపక్కల ఇళ్లు ఎత్తులో ఉండటంతో పడిన వర్షపు నీరు పల్లంలో ఉన్న పాఠశాల ఆవరణంలోనే నిలిచిపోతున్నాయి. పాఠశాల ఆవరణలో వర్షపు నీరుమురికి నీటిలో నడిచి వస్తున్న పాఠశాలలోదుర్వాసన వెదజల్లుతున్న వైనం , ప్రాథమిక పాఠశాలలో వర్షాలకు మురుగు నీరు చేరింది. రోజులు గడుస్తున్న కొద్దీ నిలిచిన నీటిలో క్రిమికీటకాలు పెరిగి దుర్గంధం వెదజల్లుతోంది. దీంతో పాఠశాలకు ఆ నీళ్లలోనే నడిచి వెళుతూ చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారు. చుట్టుపక్కల ఇళ్లు ఎత్తులో ఉండటంతో పడిన వర్షపు నీరు పల్లంలో ఉన్న పాఠశాల ఆవరణంలోనే నిలిచిపోతున్నాయి. కొద్దిపాటి కాలువ తీస్తే పడిన వర్షం నీరు నిలవకుండా వెళ్లే అవకాశం ఉన్నప్పటికి పట్టించుకున్న నా?థుడే లేదని గ్రామస్థులు విచారం వ్యక్తం చేస్తున్నారు. మండల అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు పిల్లల తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.

## అధిక వర్షాలకు మండల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

## -కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు మందడి చిదంబర్ రెడ్డి



జనసముద్రం చిన్నంబావి /జులై 22గత నాలుగు రోజుల నుండి వర్షాలు పడటం వలన మండలంలోని గ్రామాల ప్రజలు అప్రమాతంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు మందడి చిదంబర్ రెడ్డి సూచించారు నిరంతరంగా వర్షాలు కురుస్తునడం వలన ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా శిథిలావస్థలో ఉండే ఇండ్లు కూలిపోయే పరిస్థితుల్లో ఉండేవారు గ్రామపంచాయతీ లో తల దాచుకోవాలని లేదా సురక్షిత ప్రదేశాల కు వెళ్లాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు మందడి చిదంబర్ రెడ్డి సూచించారు. అత్యవసరము ఉంటే తప్ప బయటికి వెళ్లవద్దు వర్షం పడుతున్నప్పుడు రోడ్లమీద చెట్ల కింద దయచేసిఉండకండి. ముఖ్యంగా కరెంటు స్తంభాలను ఈ వర్షాకాలంలో తాగకుండా ఉండవలెను. చిన్నపిల్లలను ఆరు బయట వర్షంలో ఆడు కోవడానికి వెళ్ళనీయకుండా చూసుకోవాలి. ముందు జాగ్రత్తగా రోగాలు రాకుండా గోరువెచ్చని నీటిని తాగుతూ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## అధిక వర్షాలకు మండల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

## -కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్



జనసముద్రం చిన్నంబావి /జులై 22గత నాలుగు రోజుల నుండి వర్షాలు పడటం వలన మండలంలోని గ్రామాల ప్రజలు అప్రమాతంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ చంద్రశేఖర్ యాదవ్ సూచించారు నిరంతరంగా వర్షాలు కురుస్తునడం వలన ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా శిథిలావస్థలో ఉండే ఇండ్లు కూలిపోయే పరిస్థితుల్లో ఉండేవారు గ్రామపంచాయతీ లో తల దాచుకోవాలని లేదా సురక్షిత ప్రదేశాలకు వెళ్లాలని కాంగ్రెస్ పార్టీ చంద్రశేఖర్ యాదవ్ సూచించారు. అత్యవసరము ఉంటే తప్ప బయటికి వెళ్లవద్దు వర్షం పడుతున్నప్పుడు రోడ్లమీద చెట్ల కింద దయచేసిఉండకండి. ముఖ్యంగా కరెంటు స్తంభాలను ఈ వర్షాకాలంలో తాగకుండా ఉండవలెను. చిన్నపిల్లలను ఆరు బయట వర్షంలో ఆడు కోవ డానికి వెళ్ళనీయకుండా చూసుకోవాలి. ముందు జాగ్రత్తగా రోగాలు రాకుండా గోరువెచ్చని నీటిని తాగుతూ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.



## అలరించిన అష్టావధానం

## అనంతసాగర్ సరస్వతి క్షేత్రం లో నిర్వహణ

జన సముద్రం న్యూస్ కోహెడ జూలై 22: (కోహెడ ప్రసాదరావు)సిద్దిపేట జిల్లా అనంతసాగర్ సరస్వతీ క్షేత్రంలో అష్టకాల నరసింహరామశర్మ వేదికగా గురుపౌర్ణమి వేడుకలు ఆదివారం వైభవంగా జరిగాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని అష్టావధాన కార్యక్రమం నిర్వహించడం నిర్వహించారు. డాక్టర్ గౌరీభట్ల రఘురామశర్మ అవధాన నిర్వహణలో సభా నిర్వహణ అష్టకాల విద్యా చరణ్ , ముఖ్య అతిథి, క్షేత్ర ధర్మాధికారి అష్టకాల విద్యా మనోహరశర్మ, పృచ్ఛక వర్గంలో నిషిద్ధాక్షరి అమరవాది రాజశేఖర్ శర్మ సమస్య శ్రీమతి ములుగు జలజారాణి ,దత్తపది కొరడె పవన్ కుమార్ శర్మ , వర్ణన బొందుగులపాటి విజయ కృష్ణ ,ఆశువు పెండోట వెంకటేశ్వర్లు ,పద్య అంత్యాక్షరి సింగీతం నరసిం హారావు , అప్రస్తుత ప్రసంగం తాటికొండ శివకుమార్ శర్మ పాల్గొన్నారు. గురుపౌర్ణిమ విశిష్ఠత ,అనంత సాగర్ క్షేత్ర వైభవం, రామాయణ ,భారత కావ్యేతిహాసాల ప్రశ్నలు అట్టి ప్రశ్నలకు గాను అవధానవర్యులు ఛందోబద్ధమైన అద్భుతపద్యాలతో అలరించారు.ఇట్టి కార్యక్రమాన్ని అనంతసాగర్ సరస్వతి క్షేత్ర ధర్మాధికారి అష్టకాల విద్య మనోహర్ శర్మ అవధానులకు, వృచ్ఛుకులకు చిరు సత్కారాన్ని అందించారు .ఇట్టి కార్యక్రమంలో రామం భజేశ్యామలమ్ సభ్యులు శ్రీమతి సరస్వతీరామశర్మ సభకు స్వాగతవ చనాలు పలుకగా ,రాఘువాజ్యోతి ,హరితానర్సింహారావు వీణాచరణ్ ,శ్రీచరణ్ ,పద్యాబి, లాషులు ,తదితరులు పాల్గొన్నారు. అవధాన కార్యక్రమం అసాంతం ప్రేక్షకులను అలరిం పజేసినది.



## వరద బాధితులకు అన్నదాన

## కార్యక్రమం ఏర్పాటు చేసిన నారాయణపురం గ్రామస్తులు

జన సముద్రం న్యూస్ అశ్వారావుపేట. మేడిపల్లి గ్రామం లో వరద ప్రభావం తో ఇళ్లల్లో వరద నీరు చేరి తీవ్ర ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులకు నారాయణపురం. గ్రామస్తులు వరద నీటి వల్ల ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నులకాని శ్రీను. పసుపులేటి వీరబాబు. ఇంటి శ్రీను. పసుపులేటి నరేంద్ర. చిన్నంశెట్టి నాగేంద్రరావు. జ్ఞానాల శివ. చందా మహేష్. తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

జన సముద్రం న్యూస్, కోహెడ జూలై 22: ( కోహెడ ప్రసాదరావు)

సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం ఆనంతసాగర్ సరస్వతీ క్షేత్రం లో ఆదివారం గురు పౌర్ణిమ వేడుకలు ఘనంగా జరిగాయి. క్షేత్ర ధర్మాధికారి క్షేత్ర ధర్మాధికారి అష్టకాల విద్యా మనోహర శర్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలలో తొలుతగా గణపతి పూజ, గురు పాదుకా పూజ, శ్రీ ఆది శంకరుల సహస్ర నామాలతో కుంకుమార్చన, భక్తిగా నిర్వహించారు.తదుపరి యాజ్ఞీకులు శ్రీధర శర్మ, గౌరిభట్ల నాగరాజ శర్మ గురువు ప్రాశస్త్యం గురించి వివరించారు. క్షేత్ర ధర్మాధికారి విద్యా మనోహర శర్మ తమ సందేశం లో గురువును నమ్మిన వారికి గలిగే అద్భుత ఫలితాల గూర్చి తెలిపారు. అంతకుముందు సరస్వతీ క్షేత్రం లో కొలువుతీరిన వీణపాణి సరస్వతి మాతకు ప్రత్యేక అర్చనలు గావించారు. అనంతరం తీర్థ ప్రసాద వినియోగం, అన్న ప్రసాదాలతో కార్యక్రమం సుసంపన్నమైనది.

# పెద్ద వాగు ప్రాజెక్ట్ నిర్వాసితులను అన్ని విధాలా ఆదుకుంటాం



జనసముద్రం న్యూస్ అశ్వరావుపేట. రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణం, సమాచార, పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డిస్థానిక శాసనసభ్యులుజారె ఆదినారాయణఇటీవల కురిసిన భారీ వర్షాల వలన అశ్వారావుపేట మండలం, గుమ్మడివల్లి పెద్దవాగు ప్రాజెక్టు అధిక వరద ప్రభావంతో తెగిపోవడం జరిగింది. ఈరోజు సంబంధిత అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులతో కలసి పర్యటించిన రాష్ట్రమంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి మరియు స్థానిక శాసనసభ్యులు తెగిపోయిన ప్రాజెక్టును ముంపు ప్రాంతాలను పరిశీలించి, వరద ముంపు బాధితులను స్వయంగా కలుసుకొని పరామర్శించి అండగా నిలబడతామని హామీ ఇచ్చారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తుఫాన్ కారణంగా ఔట్ ఫ్లో కంటే ఇన్ ఫ్లో అధికంగా ఒకేసారి వచ్చినందువలన ప్రాజెక్ట్ గేట్లు ఎత్తినా సరే నీటి ప్రభావం ఎక్కువై తెగిపోవడం జరిగినదని తెలిపారు. అదేవిధంగా త్వరలోనే ప్రాజెక్టును అత్యంత నాణ్యతతో నిపుణుల పర్యవేక్షణలో శాశ్వత మరమ్మత్తులు చేయించి ఆయకట్టు రైతులకు పూర్తి వినియోగంలోకి తీసుకొస్తామని తెలియజేశారు. అలాగే రైతులనుద్దేశించి మాట్లాడుతూ ఇసుక మేటలు వేసిన వ్యవసాయ భూములలో ఇసుక మేటలు తొలగించి రైతులను ఆదుకొని అండగా నిలబడాలని అధికారులను ఆదేశించారు. అలాగే నష్టపోయిన ప్రతి రైతుకు భూమి పాస్ బుక్ తో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి నష్టపరిహారం అందిస్తామని తెలియజేశారు. వరద ప్రవాహంలో మరణించిన పశువులకు కూడా పరిహారం అందిస్తామని, ఇప్పుడు వ్యవసాయం చేసే ప్రతి రైతుకు వారు ఏ పంట వేసుకున్న ఆ విత్తనాలను ఉచితంగా అందిస్తామని తెలిపారు, అలాగే వరద ప్రవాహంలో ఇల్లు కోల్పోయిన ప్రతి ఒక్కరిని ఆదుకుంటామని వరద ప్రమాద నిర్వాసితులకు ప్రభుత్వం త్వరలో ఇచ్చే ఇండ్ల కంటే ప్రత్యేకంగా అదనంగా ఇండ్లు మంజూరు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోసీనియర్ కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్. మొగళ్ళపు చెన్నకేశవరావు. జూపల్లి ప్రమోద్. బత్తుల అంజి. తుమ్మ రాంబాబు. చిన్న శెట్టి యుగంధర్. ఆకుల శ్రీను. మిండ హరిబాబు. చిన్నంశెట్టి సత్యనారాయణ. పాల్గొన్నారు.

# చాడ ప్రభాకర్ రెడ్డి సేవలు మరువలేనివి.

### రేకొండలో ఘనంగా మాజీఎంపీపీ ప్రభాకర్ రెడ్డి వర్ధంతి వేడుకలు..



చిగురుమామిడి,జన సముద్రం న్యూస్,జులై 22:కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మాజీ ఎంపీపీ చాడ ప్రభాకర్ రెడ్డి మండల ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు భోయిని అశోక్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు మాజీ జెడ్పిటిసి అందే స్వామి, డిసిసి అధికార ప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్, సిపిఐ మండల కార్యదర్శి నాగేల్లి లక్ష్మారెడ్డి అన్నారు.మండలంలోని రేకొండ గ్రామంలో స్వర్గీయ మాజీఎంపీపీ చాడ ప్రభాకర్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని కుటుంబ సభ్యులతో కలిసి అతని విగ్రహం వద్ద పూలమాలలు వేసి సోమవారం నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రభాకర్ రెడ్డి చిన్నతనం నుండి సేవాభావం కలిగి, అనేక మందిని చేయూతను అందించాడని అన్నారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులను ప్రోత్సహించేవారని ప్రతియేట ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ప్రోత్సహిస్తూ నగదు పారితోషకం అందజేసే వారిని అన్నారు. పార్టీలకు అతీతంగా ప్రభాకర్ రెడ్డికి జిల్లాలోని మంచి గుర్తింపు ఉందని అన్నారు. వారి ఆశయాల కోసం ప్రతి ఒక్కరం కృషి చేయాలని కొనియాడారు. వారి కుమారులు సింగిల్ విండో డైరెక్టర్ చాడ శ్రీధర్ రెడ్డి,చాడ మురళీధర్ రెడ్డి సొంత గ్రామంలోని పాఠశాలలో సరస్వతి విగ్రహాన్ని ఏర్పాటు చేసి పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని కొనియాడారు. వారి ఆశయాలను వారి కుమారులు ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు. అనంతరం ప్రభాకర్ రెడ్డి ఎంపీటీసీగా ఎంపీపీగా మండలానికి చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు పరకాల కొండయ్య, తమ్మిశెట్టి రవీందర్, మండల కొమురయ్య, బోయిని పటేల్, సూరం రాములు, విలాసాగరం అంజయ్య, మొగిలి ఓదెలు, మోర ప్రవీణ్, చాడ వీరారెడ్డి, నారాయణరెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## మల్లికార్జున్ ఖర్గే జన్మదినంగా పండ్ల పంపిణి

జన సముద్రం జిల్లా ప్రతినిధి:ఏఅఖిల భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీమల్లికార్జున్ ఖర్గే జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణ ఏరియా హాస్పిటల్ కేక్ కటింగ్ పండ్ల పంపిణీ బ్రెడ్ పంపిణీ జరిగింది రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజ్ అధ్యక్షతన ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జాంగిర్ మాట్లాడుతూ ఎ ఐసిసి అధ్యక్షులు సాధారణ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా అంచలంచలుగా ఎదుగుతూ ఈరోజు జాతీయ స్థాయి వెలుగు వెలిగిన నాయకుడు భారతీయ న్యాయవాదిగా మరియు 2009 నుండి 2013 వరకు కేంద్ర మంత్రిగా కార్మిక శాఖ మరియు ఉపాధి మంత్రిగా యూపీఏ ప్రభుత్వంలో 2013 నుండి 2014 రైల్వే మంత్రిగా 2016 నుండి 19 వరకు 16వ లోక్సభలో పబ్లిక్ అకౌంట్స్ కమిటీకి చైర్మన్గా పని చేసినాడు 2021లో రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడిగా పనిచేస్తున్న మరెన్నో కార్యక్రమాలు పనిచేసిన మహా నాయకుడు మన మల్లికార్జున్ కార్గే అలాగే మాజీ కేంద్రమంత్రి ప్రస్తుత ఏఐసిసి అధ్యక్షులు పనిచేస్తున్న మన దక్షిణ భారతదేశ ముద్దుబిడ్డ శ్రీ మల్లికార్జున్ కార్గే గారి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ కార్యక్రమంలో జిల్లా సేవాదాల అధ్యక్షులు సామల రవీందర్ భువనగిరి అసెంబ్లీ ఇన్చార్జ్ ఎండి వాజిద్ చామల యువసేన నాయకులు హీరా రేకర్ శ్రీనివాస్ భువనగిరి పట్టణ సేవాదళ్ అధ్యక్షులు డాకురు ప్రకాష్ సోమ రవీందర్ రెడ్డి శనిగల ఉపేందర్ నరసింహ జానీ ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## బుడిగ జంగాల కాలనీ నీ సందర్శించిన ఒడితల ప్రణవ్


జనసముద్రం న్యూస్ ప్రతినిధి కరీంనగర్ జూలై 22:

అకాల వర్షాల కారణంగా హుజురాబాద్ పట్టణంలోని 23వ వార్డు లో ఇండ్లు అన్ని పూర్తిగా జలమయమవ్వగా బాధిత కుటుంబాలను హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ సోమవారం రోజు వెళ్లి సందర్శించి వారికి ప్రభుత్వ పరమైన అన్ని రకాల సౌకర్యాలను అందించేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొల్లూరి కిరణ్ కుమార్, సొల్లు బాబు ,ఏర్ర రమేష్, ఎర్ర రవీందర్, ఏర్ర నాగరాజు, ఖాజీపేట శ్రీనివాస్ ,మేకల కొలిపాక శంకర్, తిరుపతి, ప్రతాప నాగరాజు, సోషల్ మీడియా నియోజకవర్గ ఇన్చార్జి మిడిదొడ్డి రాజు, యేముల పుష్పలత, సందమల్ల బాబు, తదితరులు పాల్గొన్నడం జరిగింది



## స్వర్ణగిరి అభిషేకాలు కళ్యాణ మహోత్సవం దీపారాధన

జన సముద్రం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి:ఏ కౌసల్య సుప్రజా రామ పూర్వా సంధ్యా ప్రవర్తతే ఉత్తిష్ఠ నరశార్దుల కర్తవ్యం దైవమాహినికం అంటూ స్వర్ణ గిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ఈ రోజు ఉదయం 5 గంటలకు వేద పండితులు సుప్రభాత సేవను నిర్వహించారు..సుప్రభాత సేవ అనంతరం లక్ష్మి అమ్మవారు కొలువై ఉన్న గో పృష్ఠ దర్శనం చేసుకున్న భక్తులు..ఈరోజు ఉదయం 6 గంటలకు స్వర్ణ గిరి శ్రీ వేంకటేశ్వర స్వామివారికి సువర్ణ కుంభ తీర్థ కార్యక్రమాన్ని అర్చకులు వేదమంత్రాలతో నిర్వహించారు. ఉదయం 7 గంటలకు వేయి నామాలను పఠిస్తూ స్వర్ణ గిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్రనామార్చన నిర్వహించారు.కమనీయం కడు రమనీయం శ్రీ వేంకటేశ్వర కళ్యాణం, కోరిన కోర్కెలు తీర్చే స్వర్ణగిరీశుని నిత్య కళ్యాణం ఈరోజు 10:30 గంటల నుండి 12:30 గంటల నిమిషాల వరకు వైభవోత్సవ మండపం లో వేద మంత్రోచ్ఛారణల మధ్య స్వామివారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతిరోజు స్వర్ణగిరిలో జరుగుతున్న అన్న ప్రసాద వితరణ లో భాగంగా ఈ రోజు సుమారు 3 వేల మంది కి పైగా భక్తులు నిత్య అన్నప్రసాదాన్ని స్వీకరించారు.. ఈరోజు సాయంత్రం 5:30 గంటల నుండి 6:30 గంటల వరకు స్వర్ణ గిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి మాడవీధుల్లో తిరువీధి ఉత్సవ సేవను నిర్వహించారు. ఉత్సవ సేవ అనంతరం స్వర్ణ గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి సహస్రదీపాలంకరణ సేవను నిర్వహించారు. నిన్న సాయంత్రం 6:00 నుండి ఈరోజు సాయంత్రం 6 గంటల వరకు స్వర్ణ గిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న ప్రముఖులు.



## బోయినపల్లి కొండలు కుటుంబ సభ్యులకు ప్రగాఢ

## సానుభూతిని తెలియజేశాన, జిల్లా పరిషత్ చైర్మన్

బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, (జులై 22):- సోమవారం మండల పరిధిలోని రావినూతల గ్రామ మాజీ ఉపసర్పంచ్ కీర్తిశేషులు బోయినపల్లి కొండలు పెద్దకర్మ కార్యక్రమంకు హాజరై వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ, వారి కుటుంబ సభ్యులకు జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఇటీవల మరణించిన చిన్నారి బోయినపల్లి రిషిత చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులైన బోయినపల్లి అచ్యుతరావు, నరసింహారావును పరామర్శించినరు. అనంతరం ఇటీవల మరణించిన జొన్నలగడ్డ కోటమ్మ చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులైన ఖమ్మం జిల్లా ఆర్ఎంపి సంఘం ఉపాధ్యక్షులు జేడీ మూర్తి ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న ప్రజా ప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.

# తోట రాముడు డిసైడ్ చేస్తేనే బ్యాంక్ రుణాలు

జన సముద్రం దిన పత్రిక ప్రతినిధి,మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం, జూలై 22,తోట రాముడు సెటిల్ మెంట్ లు చేస్తాడని సినిమాలలో చూసాం కాని నిజ జీవితం లో కూడా అక్కడక్కడ మచ్చుకు కనబడుతున్నారు. బ్యాంకులలో దళారులను అనుమతించవద్దని రేచిని గ్రామానికి చెందిన వేముల శ్రీనివాస్, భావనపల్లి సంతోష్లు యూనియన్ బ్యాంకు మరియు తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆర్ ఎం మంచిర్యాలకు తాండూర్ మేనేజర్ కు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దళారుల దందాపై ఈనెల 20 తారీకున రేచిని బ్యాంకులో సి సి కెమెరా ఫుటేజ్ చూస్తే తెలుస్తుందని రేచిని,ఐబి తాండూర్ గ్రామములో ఉన్న బ్యాంక్ ల సేవలు దళారుల చేతుల్లోకి వేళ్ళాయని ముఖ్యంగా తెలంగాణ గ్రామీణ బ్యాంకు యొక్క సేవలు బ్యాంకు రుణాలు, లావాదేవీలకు సంబందించిన కార్యకలాపాలు కొద్దిమంది చేతుల్లో నడుస్తున్నాయని రేచిని గ్రామములో ఉన్న తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ ఇష్ట్యా రీతిలో వ్యవహరిస్తు వారికి నచ్చిన వ్యక్తులకు లోన్స్ ఇవ్వడం మరియు తోట రాముడు ( మారుపేరు )అనే వ్యక్తి ఒక దళారి ఏమి చెప్పితే అది తూచా తప్పకుండ పనిచేసే బ్యాంకు మేనేజర్ సాధారణ మనిషి బ్యాంకు కి వెళ్లి ఏదైనా లోన్ కావాలన్నా మరియు ఆఖరికి క్రాప్ లోన్ కావాలన్నా క్రాప్ లోన్ రేనివల్ చేయాలన్న ఈ తోట రాముడు చెపితే గాని బ్యాంకు కార్యకలాపాలు ముందుకు సాగవని మేన్ బ్యాంకు అధికారులకి ఇచ్చే ఆడిట్ రిపోర్ట్ వేరు ఇక్కడి బ్యాంకు లో జరుగుతున్నా పరిణామాలు వేరు అది ఏంటంటే రేచిని తెలంగాణ గ్రామీణ బ్యాంకు నాన్ ఫర్ ఫోర్మింగ్ అసిస్ట్ ఎన్పిఎ లో మీ బ్యాంకు వాళ్ళు జరిపించే ఆడిట్ రిపోర్ట్ లో మంచి పేరు ఉంది అని బ్యాంకు అధికారులు నమ్ముతున్నారు. కానీ ఇక్కడ వేరేవిదంగా జరుగుతుంది. అదేంటంటే ఉదాహరణకి ఒక రైతు లక్ష రూపాయలు వ్యవసాయ అవసరాల నిమిత్తం కొరకు లోన్ తీసుకుంటే సంవత్సరం తర్వాత లక్షరూపాయలు అసలు మరియు వడ్డీ, అదనంగా లోన్ రిన్వల్ చేసినందుకు 3,000/- రూపాయలు, సదరు వ్యక్తి దళారి అయినా తోట రాముడు రైతుల నుండి లంచం తీసుకుంటున్నాడని అన్నారు. అంటే ఈ విదంగా ఒక బ్యాంకులో చూస్తే రేచిని గ్రామీణ బ్యాంకు లో ఇంచు మించుగా సుమారుగా 500 మంది రైతులు వ్యవసాయ అవసరాల నిమిత్తం కొరకు వ్యవసాయ లోన్స్ తీసుకోని ఉన్నారు. నిరక్షరాశులయిన ఎస్సీ,ఎస్టీ ,బిసి రైతుల నుండి అదనంగా 1,50,000,00 (ఒక కోటి యాభై లక్షల రూపాయలు) వసూలు చేస్తున్నాడని తెలిపారు.మరి ఇలా చేసిన డబ్బులు దళారి ఒక్కడే తీసుకుంటున్నాడా? లేఖ ఇందులో బ్యాంకు మేనేజర్ కి కూడా వాటా ఇస్తున్నాడా? అనేది ప్రశ్నార్థకంగా మిగిలి పోతుంది. ఎందుకంటే ఈ దళారి వ్యక్తి బ్యాంకు మేనేజర్ కి వాటా ఇవ్వక పొతే ఈ తోట అనే వ్యక్తినీ బ్యాంకు మేనేజర్ బ్యాంకు లోపల ప్రతి రోజు గంటల పాటు బ్యాంకు కార్యకలాపాల సమయం ముగిసే వరకు బ్యాంకు లో ఉంచటం చూస్తే అర్థం అవుతుందని బ్యాంక్ లో సిసి కెమోరాలు పరిశీలించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ తోట అనే వ్యక్తి ఏమైనా బ్యాంకు ఎగ్జామ్స్ రాసి బ్యాంకు ఉద్యోగం పొందడా? అనేది రెచిని, తాండూర్ గ్రామాలలో చర్చనీయాశంగా మారింది. ఇవే కాకుండా ఇతని ఫైనాన్స్ దందా ఏ విధంగా ఉంటుందంటే బ్యాంకు వినియోగదారుల ప్రమేయం లేకుండా సదరు వ్యక్తి అకౌంట్ యొక్క చెక్ బుక్ లు దగ్గర పెట్టుకొని సంతకం చేయించు కోని అకౌంట్స్ నుండి ఈ తోట అనే దళారి డబ్బులు డ్రా చెయ్యడం పై సదరు బ్యాంకు మేనేజర్ నీ ప్రజలు అడిగితె నాకు సంబంధం లేదు క్యాష్ఇయర్ కి తెలుసు అని సమాధానం ఇస్తున్నాడని, బ్యాంక్ వారు



వినియోగదారుల ఆర్థిక లావాదేవీలకు సంబందించిన స్టేటుమెంట్ నీ బ్యాంకు పాస్ బుక్ పైన ముద్రించి ఇవ్వకపోవడం అదేంటి అని బ్యాంకు సిబ్బందిని అడుగుతే ప్రింటర్ పనిచేయడం లేదని సమాధానం చెపుతుంటారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే స్వయం ఉపాధి కి సంబందించిన లోన్స్ గురించి గ్రామములో ఉన్న మహిళా సంఘాలకు గాని మరియు యువతకు గాని అందుకు సంబందించిన ఇన్ఫర్మేషన్ నోటీసు బోర్డు లో పెట్టకపోవడం మరియు బ్యాంకు మేనేజర్ కి చనువుగా వుండే వాళ్లకు మాత్రమే ఈ యొక్క అవకాశాలు దక్కుతున్నాయని ఇదే విషయం పై తోట ని స్థానికులు అడగగా అందుకు అతను బదులిస్తూ నాకు జోనల్ మేనేజర్ తెలుసు రీజినల్ మేనేజర్ తెలుసు ఈ యొక్క బ్యాంకు నీ నేనే మన రెచిని ఊరికి తీసుకు వచ్చాను. మీరు ఎవరికైనా చెప్పుకోండి నాకు ఏమి కాదు బ్యాంకు మేనేజర్ కి ఏమి కాదు అని అన్నాడని తోట అనే వ్యక్తి రేచిని తెలంగాణ గ్రామీణ బ్యాంకు శాఖ లోనే కాకుండా తాండూర్ లో ఉన్న తెలంగాణ గ్రామీణ బ్యాంకు శాఖ లో కూడా పెత్తనం చెలాయిస్తూ రైతులను మోసం చేస్తున్నాడని అంతే కాకుండా ఇదే బ్యాంకు లో పని చేస్తున్న బ్యాంకు సిబ్బంది అనగా అటెండర్ కూడా ఒక బ్యాంకు మేనేజర్ లాగా చలామణి అవుతూ వినియోగదారులని చాల ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఈ విషయం పైన తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే బ్యాంకు మేనేజర్ మరియు అటెండర్ పైన శాఖ పరమైన చర్యలు తీసుకోని అట్లాగే సదరు వ్యక్తి అయినా తోట మీద చట్ట పరమైన చర్యలు తీసుకోని తెలంగాణ గ్రామీణ బ్యాంకు వినియోగ దారులకి విముక్తి కల్పించగలరని కోరుతున్నారు.

# విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయాలని ధర్నా

**-భువనగిరిలో 5000మంది పైగా విద్యార్థులతో మహార్యాలీ రాస్తారోకో**

**-2041 బడ్జెట్లో విద్యారంగానికి 20% నిధులు కేటాయించాలి:పల్లగొర్ల మోదీరాందేవ్**

యాదాద్రి భువనగిరి జిల్లా జూలై 22 భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి:-విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న 7000 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని వేలాదిమంది విద్యార్థులు భువనగిరి బాయ్స్ గవర్నమెంట్ కాలేజ్ నుంచి ప్రిన్స్ చౌరస్తా వరకు ర్యాలీ,రాస్తారోకో,పోలీసులు ఆపడంతో ధర్నా చేశారు.ఎడ్ల మహాలింగం, మణికంఠ గౌడ్,వట్టెం మధు,నితీష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ మాట్లాడుతూ విద్యార్థులకు రావాల్సిన 7000 వేలకోట్ల స్కాలర్షిప్ ఫీజు బకాయిలు ఇవ్వకుండా పేద విద్యార్థులను విద్యకు దూరం చేస్తుంది ఈ ప్రభుత్వం,100రోజుల్లోనే విద్యార్థుల సమస్యలన్నీ పరిష్కరిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక విద్యార్థుల చావులపై పేలాలు ఏరుకుంటుంది.ప్రభుత్వం 100 రోజుల్లో రాజీవ్ గాంధీ ఇందిరాగాంధీ విగ్రహాలు తప్ప రాష్ట్ర ప్రజల బ్రతుకులు ఏమి మారలేదు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్లో కొఠారి కమిషన్ ఆధారంగా విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలి.రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.50 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలి.ప్రభుత్వాన్ని నిరుద్యోగులు జబ్బకు సంచేసుకొని ఊరూరు తిరిగి అధికారంలో తీసుకొస్తే ఈ ప్రభుత్వం నిరుద్యోగులను నిలువున ముంచుతుంది మెగా డీఎస్సీ 25వేల ఉద్యోగాలు ఇవ్వాలి.గ్రూప్1,2,3, పోస్టుల టీఎస్ నుండి టీజీ కి పేర్లు మార్పుకు 2700 కోట్లు ఖర్చుపెట్టిన ఈ గొప్ప ప్రభుత్వానికి స్పైవర్లకు ఫ్లైఓవర్లకు మిషన్ భగీరథ మిషన్ కాకతీయలకు లక్షల కోట్లు ఉంటాయి కానీ విద్యార్థులకు ఇస్తానందుకు డబ్బులు లేవని చేతులు దులుపుకుంటుంది.ప్రభుత్వం సంక్షేమ హాస్టలకు సొంత భవనాలులేవు ఉన్న అద్దె కొంపలకు బెచ్చులూడి విద్యార్థులు చనిపోయే ప్రమాదం ఉన్న ఈ ప్రభుత్వం



నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తుంది ఆర్ కృష్ణయ్య కొట్లాడి విద్యార్థుల కోసం పూర్తి ఫీజులను ప్రభుత్వమే భరించే విధంగా పెట్టిస్తే ఆ జీవోను ఈ ప్రభుత్వం తుంగలోకి తొక్కుతుంది.రాజకీయంగా ఆర్థికంగా విద్యా పరంగా ఎస్సీ ఎస్టీ బీసీలు ఎదగకుండా కుట్ర చేస్తున్నారు.ప్రభుత్వం నాయకులు ఇక ఊరుకునే ప్రసక్తే లేదు.ఈ ప్రభుత్వం వెంటనే విద్యార్థుల ఫీజు బకాయిలను విడుదల చేయాలి.పెంచిన ఫీజులన్నీ ప్రభుత్వమే భరించాలి ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలి జనాభా తమాషా ప్రకారంగా ఎస్సీ ఎస్టీ బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించాలి.లేనియెడల పెద్ద ఎత్తున ఎంపి ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో ధర్నాలు రాస్తారోకోలు బస్సులు దానాలు చేసి ప్రభుత్వాన్ని అట్టుడికిస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో బీసీ సంఘం నాయకులు ఎడ్ల మహాలింగం,మణికంఠ గౌడ్,వట్టెం మధు,నితీష్ కుమార్,నుచు మహేష్,నవీన్,సిద్ధు,ఆకాష్,సతీష్,రమేష్,శ్రీకాంత్,మనోజ్,ఓం ప్రకాష్,బింగి దీపక్,రమాదేవి, మానస, సుప్రియ ,ప్రియాంక తదితరులు పాల్గొన్నారు

# పతాక స్వీకరణ దినోత్సవం సందర్భంగా వ్యాసరచన పోటీలు

జన సముద్రం న్యూస్, కోహెడ, జూలై 22: (కోహెడ ప్రసాదరావు)సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో సోమవారం లయన్స్ క్లబ్ ఆఫ్ కోహెడ ఆధ్వర్యంలో జాతీయ పతాక స్వీకరణ దినోత్సవం పురస్కరించుకొని వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ 320జి. (కరీంనగర్) జిల్లా క్యాబినెట్ సభ్యులు డాక్టర్ కోహెడ ప్రసాదరావు మాట్లాడుతూ, లయన్స్ క్లబ్ ఆఫ్ కోహెడ ఆధ్వర్యంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టుతున్నట్లు తెలిపారు. సమాజ సేవలో విద్యార్థులను కూడా భాగస్వాములను చేయాలని ఉద్దేశంతో అటు విజ్ఞానాన్ని తట్టి లేపుతూ, మరోవైపు సామాజిక సేవా దృక్పథాన్ని కల్పించడం కోసం ఇలాంటి వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కోహెడ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు, ఉచిత కంటి ఆపరేషన్లు, పాఠశాలలో పుస్తకాల వితరణ వంటి వాటిని నిర్వహించడంతోపాటు, ప్లాస్టిక్ నిషేధం, నిరక్షరాస్యత నిర్మూలన, వంటి సామాజిక అంశాలపై ప్రజల్ని చైతన్యవంతులు చేసేందుకు అనేక కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వెల్లడించారు. విద్యార్థుల సహితం చిన్నప్పటినుండే సేవా తత్పరతను కలిగి ఉండాలని తోటి పిల్లలకు సహకరించడం ఇత రులకు చేతనైన సహాయం అందించడం వంటి వాటిని అలపరచుకోవాలని కోరారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కోహెడ ఆధ్వర్యంలో విద్యార్థులకు జాతీ య పతాక స్వీకరణ దినోత్సవం సందర్భముగా వ్యాసరచన పోటీలను నిర్వహించారు. 1947 జూలై 22న పింగళి వెంకయ్య రూపొందించబడిన జాతీయ పతాకాన్ని రాజ్యాంగ సభ



ఆమోదించిన దినముగా ఈరోజుకు ప్రత్యేకత ఉందని అందువల్ల విద్యార్థులకు వ్యాసరచనల పోటలను నిర్వహించి ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను వరుసగా గూడూరి హారిణి, తాజ్మీన్, ఊళ్ళేంగల అభిరామ్ లకు లయన్స్ క్లబ్ ఆఫ్ కోహెడ అధ్యక్షులు గంగం సంతోష రెడ్డి అందించారు.ఇంకా ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం డి మహమూద్, లయన్స్ క్లబ్ ఆఫ్ కోహెడ అధ్యక్షులు గంగం సంతోష్ రెడ్డి, కార్యదర్శి కందారపు ప్రసాద్ ల్యాబ్, కోశాధికారి బండ జగన్, సీనియర్ సభ్యులు పేర్యాల సుధాకర్ రావు, ఉపాధ్యాయులు, ఎస్. స్వప్న, కె. ఓదెలు, సద్గుణ చారి, సంపత్ రమేష్,హమీద్, దేవేందర్ రమణ, కె. రవీందర్,గీ తదేవి, సురేష్ కుమార్,రాజమౌళి, పుష్పలత,రేవోజు సదానందం మరియు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు .

# ఇంగ్లీష్ టీచర్ ను ఏర్పాటు చేయాలని తల్లిదండ్రుల కలెక్టర్ వినతి

జనసముద్రం జిల్లా ప్రతినిధి భువనగిరి మండలం ముత్తిరెడ్డి గూడెం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హైస్కూల్ విద్యార్థులకు ఆంగ్లమును బోధించే ఉపాధ్యాయులను నియమించాలని విద్యార్థుల తల్లిదండ్రులు సోమవారం జిల్లా కలెక్టర్ కు ప్రజావాణి కార్యక్రమంలో వినతి పత్రం అందజేశారు. ఇటీవల జరిగిన ఉపాధ్యాయుల బదిలీల్లో గ్రామానికి ఇంగ్లీష్ టీచర్ వచ్చిన మరుసటి రోజే అనారోగ్య కారణంగా దీర్ఘ కాలిక సెలవుపై వెళ్ళినట్లు, ప్రత్యామ్నాయంగా మరో ఆంగ్ల టీచర్ ను ఇప్పటి వరకు ఏర్పాటు చేయలేదని వారు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని జిల్లా విద్యాశాఖాధికారికి, పాఠశాల లో ఆంగ్ల టీచర్ ను ఏర్పాటు చేసేటట్లు ఆదేశాలు ఇవ్వాలని వారు కోరారు. జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన వారిలో గ్రామానికి చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు నీల పెద్ది రాజు, కొమ్ము ప్రకాష్, ఏ. కనకయ్య, జి. నర్సింహ్మా, డి. సిద్దిరాములు, వెంకన్న, బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా నాయకులు కొడారి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.






## బదిలి పై వచ్చింన ఎస్ఐ నరేష్ కు సన్మానించిన చిల్కపల్లి సర్పంచ్.

సంగారెడ్డి జిల్లా ఝరసంగం మండలం జన సముద్రం ప్రతినిధి:- కథనం 22జులై. ఝరసంగం:-మండలం పరిధిలో పోలీస్ కి స్టేషన్ కి నూతనంగా ఎస్ఐ గా నరేష్ బదిలి పై విచ్చేసిన సందర్భంగా చిల్కపల్లి గ్రామ మాజీ స్థానిక సర్పంచ్ సత్యనారాయణ రెడ్డి, ఉపసర్పంచ్ శాలువాతో సన్మానించి స్వాగతం పలికారు. ఎస్సైగా విజయవంతంగా విధులు నిర్వహించాలని శుభాకాంక్షలు తెలిపారు,మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్, సత్యనారాయణ రెడ్డి, వెంకటేశం, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## టాప్రా" సర్వసభ్య సమావేశాన్ని విజయవంతం చేయగలరు



జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 22 జూలైకరీంనగర్ జిల్లాలోని హుజు రా బాద్ నియోజకవర్గం పరిధిలో గల ప్రముఖ వ్యాపార కేంద్రమైన జమ్మికుంట (టౌన్) లో తేదీ:24- జూలై- 2024 బుధవారం రోజున ఉదయం 11 గంటలకు "టాప్రా" (తెలం గాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్) ఆధ్వర్యంలో గరిగ చంద్రయ్య అధ్యక్షతన ఈ సర్వసభ్య సమావేశం జరగనుందని జమ్మికుంట శాఖ ప్రధాన కార్యదర్శి కట్ట నాగభూషణ చారి ఒక ప్రకటనలో తెలిపారు. జమ్మికుంట పట్టణం లోని శ్రీ చాణక్య డిగ్రీ కళాశాల లో ఈ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయనైనది. ఈ కార్యక్రమానికి "టాప్రా" సంఘ రాష్ట్ర సహాయ ప్రధాన కార్యదర్శి గడ్డం అశోక్ మరియు జిల్లా అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ హాజరు కానున్నారు. జమ్మికుంట యస్.టీ.ఓ (సబ్ ట్రెజరీ ఆఫీస్) పరిధిలోని పెన్షనర్స్ అందరూ పాల్గొని "టాప్రా" సర్వసభ్య సమావేశాన్ని విజయవంతం చేయగలరని కోరారు. ఈ సమావేశంలో పెన్షనర్స్ కు సంబంధించిన వివిధ సమస్యలు, అంశాలపై చర్చలు చేయను న్నట్లు తెలిపారు.



## నూతనంగా విచ్చేసిన ఎస్ఐ నరేష్ ను సన్మానిచి బిఆర్ఎస్ నాయకులు.

సంగారెడ్డి జిల్లా ఝరసంగం మండలం జన సముద్రం ప్రతినిధి:- కథనం 22జులై. ఝరసంగం:-మండలం పరిధిలో వివిధ గ్రామల సర్పంచ్లు చిరాగ్ పల్లి ఎస్ఐ గా విధులు నిర్వహించిన, నరేష్ బదిలి పై ఝరసంగం పోలీస్ స్టేషన్ కి విచ్చేసినందుకు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటేశం, మాజీ ఎంపీపీ సంగమేశ్వర్ పాటిల్, శాలువాతో సన్మానించి ఘన స్వాగతం పల్లికిన వివిధ గ్రామల సర్పంచ్లు, ఉపసర్పంచ్లు, వార్డ్ మెంబర్స్, నూతన ఎస్సైగా విజయవంతంగా శాంతిభద్రాతల పట్ల విధులు నిర్వహించాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీ కేతకి సంగమేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ నరసింహ గౌడ్, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు జగదీశ్వర్, వివిధ గ్రామల సర్పంచ్లు కృష్ణ, బస్వరాజ్, అమర్జిత్, బస్వరాజ్, శ్రీనివాస్ రెడ్డి, సంగారెడ్డి, ఫారుక్ పటేల్, శివరాజ్ పాటిల్, ఉపసర్పంచ్లు మాణిక్యం యాదవ్, శివశంకర్ యాదవ్, ఉమేష్ పాటిల్, మాజీ ధర్మకర్త నాగన్న పాటిల్, వార్డ్ మెంబర్స్ దేవిపుత్ర, ఫారుక్, శివకుమార్, పాటేల్ పాల్గొన్నారు.





## రామంచలో ముగిసిన ఉర్సు ఉత్సవాలు

### పెద్ద ఎత్తున హాజరైన భక్తులు..

చిగురుమామిడి: జన సముద్రం న్యూస్, జూలై 22:కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రామంచ గ్రామంలో ఉర్సు ఉత్సవాలు సోమవారంతో వైభవంగా ముగిసాయి.దర్గా నిర్వాకుడు మహమ్మద్ కరీంఖాన్ ఆధ్వర్యంలో ఉర్సు ఉత్సవాలను భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఘనంగా నిర్వహించారు. జిల్లాలోనే రెండో అతిపెద్దదిగా పేరు ఉన్న ఈ దర్గాను దర్శించుకునేందుకు కరీంనగర్,సిద్దిపేట,వరంగల్ ఖమ్మం, మంచిర్యాల జిల్లాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు.అర్ధరాత్రి జరిగిన సందల్ ఊరేగింపులో రామంచ గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాలు,మండలాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని విజయవంతం చేసినట్లు కరీం ఖాన్ చెప్పారు.రామంచ దర్గా అల్లా ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వర్షాలు సమృద్ధి కురిసి,పంటలు బాగా పండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం



## రైల్వేకోడూరు నియోజకవర్గాన్ని.... ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం... "ముక్కా రూపానంద రెడ్డి'



సిమెంట్ రోడ్డు రహదారి నిర్మాణానికి భూమి పూజ చేసిన శ్రీ ముక్కారూపానంద రెడ్డి...

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ జూలై 22 జనసముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా, రైల్వే కోడూరు నియోజకవర్గంలో, చిట్వేలు మండలం, నాగవరం పంచాయతీ, ఉప్పరపల్లి గ్రామంలో 220 మీటర్ల సిమెంటు రోడ్డు నిర్మాణానికి దాదాపు అంచనా 12 లక్షల వ్యాయంతో సిమెంట్ రోడ్డు రహదారి నిర్మాణానికి భూమి పూజ చేసి, టెంకాయ కొట్టి పని ప్రారంభించిన రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జ్ శ్రీ ముక్కా రూపానంద రెడ్డి , అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాలకు రవాణా సౌకర్యం కల్పించడానికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నాము, అందుకోసం గ్రామాలలో సిమెంటు రోడ్డు నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం, ఈ కార్యక్రమంలో తాతంశెట్టి నాగేంద్ర , పంతగాని నరసింహ ప్రసాద్ , గుండయ్య నాయుడు,అనిత దీప్తి,మాలే బాబు, వేల్పురి వెంకటేష్, మాలే శివయ్య, శీను,%ూా% ప్రతాపరెడ్డి,బత్తిన వేణుగోపాల్ రెడ్డి,రాజు కుంట నరసింహ, గంగరాజు వెంకటేశ్వర్లు రాజు, ముప్పాల రాజశేఖర్ రాజు, లారీ సుబ్బరాయుడు,బాలు రామాంజులు నాయుడు, కేకే చౌదరి,%జూఎఅ% బ్రదర్స్, బాబుజి, తురక వెంకటేష్, చంగల్ రాయుడు, రవికుమార్ రాజు, వరికుట్టి నాగరాజా, నవీన్,చిన్నరెడ్డి రాజగోపాల్ రెడ్డి, రైల్వే కోడూరు నియోజకవర్గ ఎన్డీఏ కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## బాబాయి హత్యపై ధర్నా చేయలేదేం ?.. వైయస్సార్సీపీ జగన్ మోహన్ రెడ్డి..?

### వినుకొండ హత్య వ్యక్తి గత హత్య...? వివేక హత్య గొడ్డలి ఎటు "జగన్ రెడ్డి" ..?

ప్రశాంతంగా ఉన్న ఆంధ్ర రాష్ట్రాన్ని.. హత్యలు' మానభంగాలు, మత్తు పదార్థాల అమ్మకాలకు.. బీజం పోయొద్దు అంటున్న.... "షర్మిలారెడ్డి"...!అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ జూలై 22 జనసముద్రం న్యూస్జగన్ హత్యా రాజకీయాలు చేశారని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. సొంత చెల్లెళ్లకు జగన్ వెన్నుపోటు పొడిచారని మండిపడ్డారు. బాబాయి హత్యపై ఢిల్లీలో ఎందుకు ధర్నా చేయలేదని ప్రశ్నించారు. వివేకా హంతకులతో జగన్ కలిసి తిరుగుతున్నారని ఆరోపించారు. హత్య రాజకీయాలు చేసి ఆంధ్ర రాష్ట్రాన్ని భ్రష్టు పెట్టించొద్దు జగన్... అసెంబ్లీలో ఉండకుండా జగన్ ఏం చేస్తారని ప్రశ్నించారు. వినుకొండ హత్య..? వ్యక్తిగత హత్యేనని.. రాజకీయ హత్య కాదన్నారు. జగన్ రెడ్డి లాంటోళ్ళకు రాజకీయ కోణంలో చూస్తూ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేయాలని చూస్తున్నాడు అంటూ మండిపడ్డారు...

## మదనపల్లె సబ్ కలెక్టర్ ఆఫీస్? లో అగ్నిప్రమాదం

### భూముల రికార్డులు దగ్ధం కావడంతో.. తీవ్రంగా స్పందించిన "ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు"



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ జులై 22 జనసముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా మదనపల్లి నియోజకవర్గంలో సబ్ కలెక్టర్ ఆఫీస్ లోభూముల రికార్డులు దగ్ధం చేశారని ఆరోపణలు జరిగిన ఘటనను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అత్యంత సీరియస్?గా తీసుకున్న ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఫైళ్లు దగ్ధం కావడంపై తీవ్రంగా స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అగ్నిప్రమాదంపై విచారణకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం మదనపల్లెకు ప్రత్యేక హెలికాప్టర్ లో తక్షణమే వెళ్లాలని డీజీపీకి ఆదేశంకాసేపట్లో మదనపల్లెకు డీజీపీ, సీఐడీ చీఫ్



## మూడవ రోజు దీక్షకు మద్దతు తెలిపిన సిపిఐ, ఏఐటియుసి

జనసముద్రంన్యూస్, జులై 22, పల్నాడు జిల్లా, నర్సరావుపేట.

పట్టణంలోని బ్రహ్మానంద రెడ్డి కాంప్లెక్స్ లో ఉన్న కూరగాయల షాప్ లను మున్సిపల్ కమిషనర్ హఠాత్తుగా పడగొట్టారు అని వీధి విక్రయదారుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ ఐ టి యు సి అనుబంధం తెడ్డు వెంకటేశ్వర్లు తీవ్రంగా ఖండించారు. ఇప్పటికైనా బ్రహ్మానంద రెడ్డి కాంప్లెక్స్ ను ఆక్రమించుకున్నటువంటి ఆక్రమదారుల పైన చర్యలు తీసుకోవాలని, నిరుపేదలైన కూరగాయలు అమ్ముకొని జీవిస్తున్న చిన్న చిరు వ్యాపారులను భయభ్రాంతులకు గురి చేయటం ఏ మాత్రం భావ్యం కాదని ఆయన అన్నారు. తక్షణమే బాధితులకు న్యాయం చేయాలని లేని పక్షాన సిపిఐ ఏఐటీయూసీ పక్ష ధర్నా నిర్వహిస్తామని వారి హెచ్చరించారు. ఈసందర్భంగా వారు మూడవ రోజు దీక్ష కు మద్దతు తెలిపారు. ఈ విషయాన్ని కలెక్టర్ మరియు హైకోర్టు వారి దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, సిపిఐ పట్టణ కార్యదర్శి వైదన వెంకట్, సిపిఐ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, ఎస్కే చిన్న జాన్ సైదా, బాధితులు రామిశెట్టి శంకర్, అనిల్, చింత శ్రీనివాసరావు ,సుబ్బారావు, సాంబయ్య, శివ, కోటేశ్వరరావు, సుబ్బయ్య, అన్నమయ్య, జేవియర్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలి. జిల్లా కలెక్టర్. పార్వతీపురం మన్యం.



జనసముద్రం న్యూస్.సాలూరు టౌన్.తేదీ : 22 జూలై 2024. సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్ వైద్యులకు సూచించారు. సోమవారం సాలూరులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించుటకు విచ్చేసిన జిల్లా కలెక్టరు సాలూరు ఏరియా హాస్పిటల్ ను తనిఖీ చేశారు. చికిత్స పొందుతున్న చిన్నారులు, పెద్దలతో మాట్లాడారు. వైద్య సేవల పట్ల ఆరా తీశారు. సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. ఏరియా ఆసుపత్రి పరిధిలో రక్తహీనత సమస్యలపై ఆరా తీసారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరికీ రక్త నమూనా సేకరించి రక్త హీనతను పరిశీలించాలని ఆయన ఆదేశించారు. రక్త హీనత నివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. గర్భిణీలలో రక్త హీనతపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని తద్వారా ప్రసవ సమయంలో ఇబ్బందులు రాకుండా చూడవచ్చని చెప్పారు. చిన్నారుల్లో సైతం రక్త హీనత లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. అంగన్వాడీలలో చిన్నారులకు, గర్భిణీలకు, బాలింతలకు పౌష్టిక ఆహారం విధిగా అందాలని, దీనిని పక్కాగా పర్యవేక్షణ చేయాలని ఆయన చెప్పారు. జిల్లాలో రక్త నిల్వలు తక్కువగా ఉన్నాయని ఆయన అన్నారు. రక్తదాన శిబిరాలు నిర్వహించి సేకరిస్తామని ఆయన పేర్కొన్నారు. జిల్లాలో రక్త కణాల విభజన యూనిట్ (%దీశ్రీశీశీ షీఎజూశీఅవత్ం ంవజూఋతీఫ్శీతీ%) ఏర్పాటు చేస్తామని తెలిపారు. రక్త నిధి కేంద్రాలు ఎక్కువ ఏర్పాటుకు ప్రయత్నిస్తామని ఆయన అన్నారు. సాలూరులో ప్రస్తుతం 50 పడకలు ఉన్నాయని, వంద పడకలకు పెంచడం జరిగిందని, నిర్మాణాలు జరుగుతున్నాయని చెప్పారు. నిర్మాణాలు త్వరగా పూర్తి చేయుటకు చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. రోగుల తాకిడి ఎక్కువగా ఉన్నందున తాత్కాలిక షెడ్ ను రూ.10 లక్షలతో నిర్మించుటకు మంజూరు చేశామని ఆయన చెప్పారు. రోగులకు మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండాలని, మందులు సమయానికి ఇవ్వాలని ఆదేశించారు. మలేరియా, డెంగ్యూ కేసులు నమోదు అవుతున్నాయని, నియంత్రణలో ఉన్నప్పటికీ పూర్తి అప్రమత్తంగా ఉండాలని ఆయన ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పరిసరాల పరిశుభ్రత పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి.ఎం %డ%హెచ్.ఓ శివ కుమార్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుపేదలకు, అన్నార్తులకు అతి తక్కువ ధరకే భోజనం పెట్టేం దుకు అన్న క్యాంటీన్లను ముఖ్యమంత్రి చంద్రబాబు పునరుద్ధరిస్తున్నారు: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి . జూలై.22. ఎన్డీఏ పార్టీల నాయకులతో కలిసి గుడివాడలో అన్నా క్యాంటీన్ల పునర్ నిర్మాణ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే రాము. ఏజీకే స్కూల్ వద్ద రూ.8.50లక్షలు..... తుమ్మల రామబ్రహ్మం పార్కులో రూ.12.50 లక్షలతో నిర్మించనున్న అన్నా క్యాంటీన్ల నిర్మాణ శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే రాము.ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కామెంట్స్పేదవారికి పట్టెడు అన్నం పెట్టాలన్న అన్న ఎన్టీఆర్ ఆలోచనల మేరకే..... సీఎం చంద్రబాబు అన్నా క్యాంటీన్ పథకాన్ని ప్రవేశపెట్టారు. ఎన్నికల్లో పేదలకు ఇచ్చిన హామీని నెరవేర్చడానికి చంద్రబాబు మళ్లీ అన్న క్యాంటీన్లు ప్రారంభిస్తున్నారు. పెన్షన్లతో మొదలుకొని ఎన్నికల్లో చెప్పిన ప్రతి మాటను.... సీఎం చంద్రబాబు చేసి తీరతారు.... ఇప్పటికే ఆ దిశగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గత వైకాపా ప్రభుత్వ విద్వాంసాల్లో భాగంగా . ... పేదల కడుపు నింపే అన్న క్యాంటీన్లను మూసివేశారు. పేదవారి వద్ద నుండి నోటి కాడ కూడు లాక్కున్న... వైకాపా అదే పేదవారి చేతిలో సర్వనాశనం అయిపోయింది. ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలను ఎన్డీఏ ప్రభుత్వం మరిన్ని అమలు చేస్తుంది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్,మున్సిపల్ మాజీ ఛైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, పిన్నమనేని బాబ్జి, దారం నరసింహారావు, మున్సిపల్ కమిషనర్ బాలసుబ్ర మణ్యం, ఐలా చైర్మన్ లింగం ప్రసాద్, మాజీ ఎంపీపీ గుత్తా చంటి,బొంబాయి శ్రీను,పండ్రాజు సాంబయ్య, గుడివాడ బిజెపి ఇన్చార్జ్ దావులూరి సురేంద్రబాబు, పట్టణ బిజెపి అధ్యక్షుడు యర్రపోతు అర్జున్, టిడిపి - జనసేన-బిజెపి పార్టీల నాయకులు, మున్సిపల్ అధి.కారులు, తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి అర్ అంబేద్కర్ విగ్రహం పై ముస్లింలు దాడి



జనసముద్రం న్యూస్ పెడన ప్రతినిధి. జులై.22.దాడిని ఖండిస్తూ పెడన గ్రామ దళితులకు అండగా నిలుస్తూన్న మాల మహానాడు కమిటీపెడన నియోజవర్గం పెడన గ్రామంలోని ఆరో వార్డు దళిత కాలనీలో భారతరత్న ప్రపంచ మేధావి పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆ గ్రామంలో నివసిస్తున్న అబ్దుల్ సలాం అతని బంధువులు కలిసి అంబేద్కర్ విగ్రహాన్ని కూల్చివేసే ప్రయత్నం చేశారు. ఈ నేపథ్యంలో అడ్డుపడుతున్న దళితులపై అబ్దుల్ సలాం అతను భార్య విచక్షణ రహితంగా మాల కులానికి చెందినవారు మహిళల్లో మీరేంటి మీ విగ్రహం మా ఇంటి దగ్గర ఎందుకు ఉంచాలని వ్యతిరేకిస్తూ కులం పేరుతో దూషించి తిరగబడ్డారు ఈ క్రమంలో దళిత నాయకులు, కుల సంఘాలు పెడన గ్రామానికి వెళ్ళి మాల మహానాడు కృష్ణా జిల్లా అధ్యక్షుడు పంతగాని సురేష్ మాల మహానాడు యూత్ అధ్యక్షుడు గోదా స్టీవెన్ సన్ ఇరువురు మాట్లాడుతూ, అవమానపడ్డ దళితులను అండగా నిలుస్తామని అంబేద్కర్ విగ్రహాన్ని కూల్చివేసే ప్రయత్నం చేసిన ముస్లింలకు తగిన గుణపాఠం చెప్పి వాళ్లపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు కట్టించి రిమాండ్కు పంపించే వరకు ఉద్యమాలు చేపడతామని ఈ సమస్యను మాల మహానాడు రాష్ట్ర మరియు జాతీయ నాయకుల దృష్టికి తీసుకెళ్తామని దోషులపై కేసులు కట్టనీ పక్షాన రోడ్లపై ధర్నాలు చేపడతామని గ్రామంలోని దళితులకు భరోసా ఇచ్చారు. భారత రాజ్యాంగంలో అంబేద్కర్ గారు ముస్లింలు పౌరసత్వాన్ని కలిగి ఉండాలని రాజ్యాంగాన్ని రాస్తే ఆ ముస్లింలే అంబేద్కర్ విగ్రహాన్ని కూల్చే ప్రయత్నం చేస్తుంటే ఏమనాలి ఈ దృశ్యాన్ని చూసి ఏం మాట్లాడాలి, అంబేద్కర్ మరణించి దాదాపుగా 60 సంవత్సరాలు పైబడి వస్తున్న ఇంకా అంబేద్కర్ విగ్రహాలు ధ్వంసం, దళితులపై దాడులు చేస్తూనే ఉన్నారు. భారతదేశంలోను మన ఆంధ్ర రాష్ట్రంలో దళితులపై దాడులు దళితులైనటువంటి ఆడపిల్లలపై హత్యాచారాలు రోజురోజుకీ మితిమీరిపోతున్నాయి మొన్నటికమున్న కడప జిల్లాలో కదిరి ప్రభాకర్ అనే వృద్ధుడిపై సల సల మరుగుతున్న నూనెను పోసిన తరుణం, నిన్నటి రోజున నా దళిత ఆడబిడ్డపై కుక్కలు కన్న హీనంగా , విచక్షణ రహితంగా , మానభంగం చేసి చంపేసిన వైనం, ఈరోజు భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహాన్ని కూల్చి వేస్తున్న దృశ్యం, ఎటు పోతుంది దేశం ప్రపంచ దేశాలన్నీ విద్య వైపు అభివృద్ధి బాటలో పోతుంటే నా భారతదేశం మాత్రం మతాలను కాలరాస్తూ, కులాలను తొక్కుకుంటూ, నడుస్తుంది అంటూ డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని దోషాలను శిక్షించాలని కోరుతున్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మాలమహానాడు కృష్ణా జిల్లా అధ్యక్షుడు సురేష్ కృష్ణ జిల్లా యూత్ అధ్యక్షుడు గోదా స్టీవెన్ సన్ మలమాహానాడు మాల మహా నాడు మచిలీపట్న మండల అధ్యక్షుడు ఉచ్చుల గణేష్, నిరంజన్ రావు , నీలాంబర, పెడన పట్టణ అధ్యక్షులు చిరుగురి కొండయ్య, పెదపారుపూడి మండల కమిటీ యువత, అలాగే అరిపిరాళ్ల గ్రామ అంబేద్కర్ యూత్ దోమతోటి రత్న కుమార్ మద్దాల సన్నీ, లేళ్ళ శ్రీనివాసరావు,గరవల్లి ప్రకాష్, కొండే నాగరాజు,కంధమల విజయ్, దోమతోటి నాని, బొడుగు అరవింద్ నువ్వుల తంబి, సరిపల్లి ప్రశాంత్ ,గెద్దల రోహిత్, మోచర్ల ఆనంద్,మెండెం భాను , సందీప్, లివిన్, రవీంద్ర, వారా దిలీప్, బత్తుల చరణ్, గ్రామ దళితులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## వరద ముంపు గ్రామాలలో కలెక్టర్, ఎస్పీ సుడిగాలి పర్యటన



బోటులో బాధితులను కలుసుకున్న కలెక్టర్, ఎస్పీ

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌను రిపోర్టర్ జూలై 22 పునరావాస కేంద్రాలలో వరద బాధితులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సేవలందించాలని అధికారులను కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. వరద కారణంగా ముంపునకు గురైన కుక్కునూరు, వేలేరుపాడు మండలంలోని పలు గ్రామాలలో సోమవారం కలెక్టర్, ఎస్పీ సుడిగాలి పర్యటన చేశారు. వరద నీటిలో మునిగి రహదారి మార్గాలు దెబ్బతిన్న వేలేరుపాడు మండలం తిరుమలాపురం, నార్లవరం గ్రామాల ప్రజలను కలిసేందుకు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిశోర్ తో కలిసి కలెక్టర్ వెట్రిసెల్వి బోట్ ద్వారా వరద ముంపు గ్రామాల ప్రజలను కలిశారు. ఒకొక్క కుటుంబానికి 3 రోజులకు సరిపడా బియ్యం, కందిపప్పు, వంటనూనె, 5 రకాల కూరగాయలు, నిత్యావసర సరుకులను, ప్రతీ ఇంటికి వాటర్ పాకెట్స్ ఒక బస్తా చొప్పున ఇంటింటికి సిబ్బంది అందిస్తున్నారని, ప్రజలకు సక్రమంగా అందుతున్నాదా అని ప్రజలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రజలు అధైర్యపడొద్దని, బాధితులకు ఎటువంటి నష్టం కలగకుండా జిల్లా యంత్రాంగం మీ వెనుక ఉంటుందని బాధితులలో కలెక్టర్ భరోసా నింపారు. అనంతరం దాచారం ఆర్ అండ్ ఆర్ కాలనీకి చేరుకొని అక్కడ ప్రజలకు అందుతున్న సేవలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న నిత్యావసర సరుకులు, త్రాగునీరు అందుతున్నదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కష్ట సమయంలో ప్రజలకు అందుబాటులో ఉండాలని, వారిలో ధైర్యం నింపాలని కలెక్టర్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బాధితులకు వరద సహాయం అందించడంలో అధికారులు ఎటువంటి అలసత్వాన్ని ప్రదర్శించవద్దని, నిర్లక్ష్యం వహించేవారిపై చర్యలు ఉంటాయని కలెక్టర్ హెచ్చరించారు. అనంతరం కుక్కునూరు చేరుకొని వరద పునరావాస కేంద్రంలో బాధితులకు అందుతున్న సేవలను కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వెంట ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి ఎం. సూర్యతేజ, డిఆర్డిఏ పీడీ ఆర్. విజయరాజు, డిపిఓ తూతిక శ్రీనివాస్ విశ్వనాథ్, డీఎస్ ఓ ఆర్.సత్యనారాయణ రాజు, జిల్లా పౌర సరఫరాల సంస్థ డి ఎం మంజుభార్గవి, తహసీల్దార్ చిన్నారావు, ప్రభృతులు పాల్గొన్నారు.

## ఫ్యాన్ ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య.



జూలై 22 (జనసముద్రంన్యూస్ చింతపల్లి ). చింతపల్లి గ్రామానికి చెందిన పేర్ల వెంకట్ రెడ్డి తండ్రి జంగారెడ్డి, వయసు 51 సంవత్సరాలు చింతపల్లి మండలం కేంద్రంలో మెకానిక్ షాప్ నడుపుతు ఆర్థిక ఇబ్బందుల కారణంగా మరియు అప్పుల బాధతో తీవ్ర మనోవేదనకు గురి అయి తన మెకానిక్ షాపు (డబ్బా) లో ఆదివారం రోజు రాత్రి సమయంలో వైరుతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. సోమవారం అతని భార్య పేర్ల రాధా ఇచ్చిన ఫిర్యాదు మేరకు చింతపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లుగా చింతపల్లి మండల ఎస్సై బి యాదయ్య తెలియజేశారు

# మాచర్ల పట్టణం లో గుర్తు తెలియని వ్యక్తులు కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నారు : కొమెర దుర్గారావు





జనసముద్రంన్యూస్, జులై 22, పల్నాడు జిల్లా, మాచర్ల. మాచర్ల పట్టణం లోని 24వ వార్డు లో పోలేరమ్మ ఆలయం వద్ద ఎన్టీఆర్ దిమ్మెను రాత్రి దుండగులు పగులగొట్టడం జరిగింది. విషయం తెలిసి అక్కడికి చేరుకున్న టీడీపీ శ్రేణులు ఇలాంటి కవ్వింపు చర్యలు లాంటి దుశ్చర్యలకు పాల్పడితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని పట్టణ టీడీపీ అధ్యక్షుడు కొమెర దుర్గారావు హెచ్చరించారు. మీరు ఇక్కడ ఉండగలుగుతున్నారంటే అది మా నాయకుడు బ్రహ్మారెడ్డి భిక్ష , దయ అని ప్రత్యర్థులను ఉద్దేశించి దుర్గారావు అన్నారు. విషయం తెలిసిన పోలీసులు అక్కడకు చేరుకుని వివరాలు సేకరించారు. సంఘటన జరిగిన ప్రదేశంలో పెద్ద సుత్తి,కర్ర లభించటం విశేషం. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షుడు కొమెర దుర్గారావు, బండ్ల శ్రీనివాసరావు తో పాటు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరద ప్రభావిత బాధిత ఇళ్లకు వెళ్లి ప్రజలను వరద పునరావాస కేంద్రాలకు రావలసిందిగా విజ్ఞప్తి చేసిన కలెక్టర్ కె.వెట్రిసెల్వి, ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ లు

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ జులై 22

స్పందించిన ప్రజలు.. పునరావాసాలకు తరలింపు

గోదావరి వరదల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ లు ఏలూరు జిల్లాలోని కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లోని వరద ముంపు గ్రామాలలో పర్యటించి వరద తీవ్రత దృష్ట్యా సురక్షిత ప్రాంతాలకు తరలి రావలసిందిగా వరద ముంపు గ్రామాల ప్రజల ఇళ్ల వద్దకు వెళ్లి విజ్ఞప్తిచేశారు.కుక్కునూరుమండలంలోనికౌడిన్యముక్తి, వేలేరుపాడు మండలంలోని చాకరపల్లి గ్రామాలలోని ప్రజల ఇళ్లకు వెళ్లి వరద సహాయక కేంద్రాలకు రావలసిందిగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి విజ్ఞప్తి చేశారు. గోదావరి వరద మరింత పెరిగితే ప్రమాదమని, గోదావరి వరద ఉధృతి తగ్గేంతవరకు వరద పునరావాస కేంద్రాలలో ఉండాలని ప్రజలను కోరారు. వరదల కారణంగా మీకు ఎటువంటి నష్టం



కలగకుండారాష్ట్ర ప్రభుత్వంఅన్నిచర్యలుతీసుకుందని, ప్రజలు జిల్లా యంత్రాంగానికి సహకరించి పునరావాస కేంద్రాలకు తరలి రావాలన్నారు. కలెక్టర్ విజ్ఞప్తి మేరకు అంగీకరించిన కుక్కునూరు మండలంలోని కౌడిన్యముక్తి గ్రామ ప్రజలను అధికారులుమాధవరంగ్రామపంచాయతీలోనిమద్రిపాడుఆర్అండ్ ఆర్ కాలనీ కి తరలించారు.వేలేరుపాడు మండలం చాకరపల్లి గ్రామాన్ని సందర్శించి కలెక్టర్ చేసిన విజ్ఞప్తికి ప్రజలు స్పందించారు. చాకరపల్లి గ్రామంలోని ప్రజలను అధికారులు దాచారం లోని ఆర్ అండ్ ఆర్ కాలనీ కి తరలించారు. అనంతరం వేలేరుపాడు మండలం కన్నయ్యగుట్ట అంగన్వాడీ కేంద్రంలో నిత్యావసర వస్తువుల స్టాక్ పాయింట్ ను జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. వరద కారణంగా రహదారి సౌకర్యం లేని గ్రామాలకు 3 రోజులకు సరిపడా 5 కిలోల బియ్యం, అరకేజీ కందిపప్పు, అరకేజీ వంటనూనె, టమాటా, ఉల్లిపాయలు, మిర్చి, బంగాళాదుంపలు, తదితర కూరగాయలు కేజీ చొప్పున నిత్యావసర సరుకులను, ప్రతీ ఇంటికి వాటర్ పాకెట్స్ ఒక బస్తా చొప్పునఇంటింటికి సిబ్బంది అందించారన్నారు.జిల్లా కలెక్టర్ వెంట డిఆర్డిఏ పీడీ ఆర్. విజయరాజు, డిపిఓ తూతికశ్రీనివాస్విశ్వనాథ్,డీఎస్ఓఆర్.సత్యనారాయణ రాజు, జిల్లా పౌర సరఫరాల సంస్థ డి ఎం మంజుభార్గవి, తహసీల్దార్ చిన్నారావు, ప్రభృతులు పాల్గొన్నారు.

# ఎటపాక మండలంలో సహాయక చర్యల కోసం పడవలు ఏర్పాటు చేయాలి:మూడే సతీష్ కుమార్ నాయక్

జనసముద్రం న్యూస్ ఎటపాక 22, జులై 24:



వరదల సహాయక చర్యల్లో భాగంగా ఎటపాక మండలంలో మురుమూరు, నందిగామ, కృష్ణవరం, నెల్లిపాక, తోటపల్లి, చోడవరం, రాయానిపేట, గుండాల, పురుషోత్తపట్నం, ఎటపాక, చెన్నంపేట, కన్నాయ్ గూడెం, గ్రామాలలో పడవలు ఏర్పాటు చేయాలని భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మూడే సతీష్ కుమార్ నాయక్ అధికారులను కోరారు

ముంపుకు గురయ్యే గ్రామాల ప్రజలకు ముందస్తు చర్యలుగా వారికి పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి వారికి నిత్యవసర వస్తువులతోపాటు వారికి అవసరమయ్యే క్యాండిల్స్ దుప్పట్లు దోమల కోసం జట్కాయిల్స్ సమకూర్చేల చర్యలు తీసుకోవాలని వరద బాధితులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వం యంత్రాంగం పై ఉంది కనుక సరైన సమయంలో వారికి అవసరమయ్యేవన్ని సమకూర్చి వారికి ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రభుత్వ యంత్రాంగాన్ని కోరి ప్రార్థిస్తున్నాను.

# కౌలు రైతులు తప్పకుండా కౌలు కార్డులు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఎన్. లక్ష్మీనారాయణ తెలియజేశారు

జనసముద్రం న్యూస్ –(దొనకొండ ప్రతినిధి)

పెద్ద రైతుల వద్ద పొలం కౌలుకు తీసుకొని పంటలు సాగు చేయబోయే రైతులకి సిసిఆర్సి కార్డులు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఎన్. లక్ష్మీనారాయణ తెలియజేశారు రైతు సేవ కేంద్రాలు అయినటువంటి ఇళ్ల చెరువు. మంగినపూడి గ్రామాలలో కౌలు పత్రాల మంజూరు పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది సి సి ఆర్ సి కార్డు కోసం భూ యజమాని ఆధార్ కార్డు పొలం వన్ బి మరియు రైతు యొక్క ఆధార్ నకలు పత్రాలు తీసుకొని సంబంధిత సచివాలయంలోని గ్రామ రెవెన్యూ అధికారిని సంప్రదించాలని ఎన్ లక్ష్మీనారాయణ కోరారు ఈ సంవత్సరం ఒక్కో రైతు సేవ కేంద్రం పరిధిలో 73 కార్డులు ఇవ్వాలనే లక్ష్యాన్ని ఉన్నత అధికారులు నిర్దేశించినట్లు ఎన్ లక్ష్మీనారాయణ తెలియజేశారు యజమాని హక్కులకు భంగం కలగకుండా ప్రభుత్వం కవులు దారు హక్కు చట్టం 2019 చేసిందని. కౌలుకు తీసుకున్న రైతుకి ఆ సంవత్సరం పంట మీద మాత్రమే హక్కు కలిగి ఉంటుందని లక్ష్మీనారాయణ తెలియజేశారు పొలం మీద ఎలాంటి హక్కు ఉండదని అమ్ముకోవడానికి కుదరదని వ్యవసాయ



అధికారి లక్ష్మీనారాయణ తెలియజేయడం జరిగింది ఈ కౌ లు దారు కార్డు తీసుకోవడం వలన కౌ లు దారులకు పంట నమోదు చేయించుకునేందుకు ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టం జరిగితే ఇన్పుట్ సబ్సిడీ పొందేందుకు పండిన పంట ఉత్పత్తులను కొనుగోలు కేంద్రాలలో అమ్ముకునేందుకు ఉపయోగపడుతుందని ఆయన తెలియజేశారు అలాగే బ్యాంకుల ద్వారా రుణం పొందటానికి కూడా ఈ కార్డు ఉపయోగపడుతుంది గ్రామ స్థాయిలో ప్రతి రైతు సేవ కేంద్రాలలో గ్రామ రెవిన్యూ వ్యవసాయ సహాయకులు సచివాలయ సిబ్బంది కౌ లు రైతులను గుర్తించాలని లక్ష్మీనారాయణ తెలియజేశాడు కావున గ్రామంలోని రైతులు ఎవరైనా కౌ లు కు తీసుకొని సాగు చేస్తున్నట్లు అయితే తప్పకుండా కౌలు కార్డు లు కావాలంటే దరఖాస్తు చేసిన మూడు దినాలలోపు కార్డు మంజూరు చేయబడుతుందని ఎన్ లక్ష్మీనారాయణ తెలియజేశారు పంట నమోదులో కౌలు కార్డుదారులు అందరినీ చేర్చాలని వ్యవసాయ అధికారి ఎన్ లక్ష్మీనారాయణ తెలియజేశారు ప్రభుత్వం ద్వారా పంట సాగుకు అందించే రైతు భరోసా నిధులు కూడా పొలం లేని కౌలు దారులకు కార్డు ద్వారా అందజేస్తారని లక్ష్మీనారాయణ తెలియజేశాడు షెడ్యూల్ కులాలు తెగలు వెనుకబడిన తరగతులు ముస్లిం మైనార్టీ కౌలు రైతులకు భరోసా కి అర్హులని తెలియజేయడం జరిగింది కావున మండలంలోని కౌ లు రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు

ఈ అవగాహన కార్యక్రమంలో వీఆర్వోలు డి. మాచర్ల.కె. కోటయ్య వి ఏ ఏ లు రాధిక ఇన్ని బాబు. పంచాయితీ సెక్రెటరీ నాగార్జున ఆయా గ్రామాల రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది

# రాజంపేట పరిధిలో ముగ్గురు ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్టు ఏడు ఎర్రచందనం దుంగలతో పాటు 2మోటారు సైకిళ్లు స్వాధీనం

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ జూలై 22 జనసముద్రం న్యూస్

అన్నమయ్య జిల్లా రాజంపేట పరిధిలోని కావలిపల్లి రాయవరం సెక్షన్ వద్ద మామిడి తోటలో 7ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకోవడంతో పాటు ముగ్గురు స్మగ్లర్లను టాస్క్ ఫోర్సు పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రెండు మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్సు ఇన్చార్జి, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆదేశాలతో, టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ.శ్రీనివాస్ అధ్వర్యంలో డీఎస్పీ చెంచుబాబు సూచన మేరకు ఆర్ఐ (ఆపరేషన్స్) సురేష్ కుమార్ రెడ్డి కి చెందిన ఆర్ఎస్ఐ కే.సురేష్ బాబుకు చెందిన టీమ్ ఆదివారం రాత్రి నుంచి అన్నమయ్య జిల్లా రాజంపేట సమీపంలోని సానిపాయ రేంజ్ లోని రాయవరం నుంచి ఎంట్రీ ఎగ్జిట్ పాయింట్లను తనిఖీ చేసుకుంటూ వెళ్లారు. సోమవారం తెల్లవారు జామున రెడ్డివారిపల్లి మాచిరెడ్డిగారి పల్లి రోడ్డుకు తూర్పు వైపున ఉన్న మామిడి తోట వద్దకు చేరుకున్నారు. అక్కడ మూడు మోటారు సైకిళ్లపై కొందరు వ్యక్తులు కూర్చుని ఉన్నారు. వారిని చుట్టుముట్టగా, ఒక వ్యక్తి ఒక మోటారు సైకిల్ లో పారిపోయాడు. మిగిలిన ముగ్గురుని పట్టుకుని



విచారించి, సమీపంలో ఎర్రచందనం దుంగలు కల డంప్ ను కనుగొన్నారు. అక్కడ ఏడు ఎర్రచందనం దుంగలు ఉన్నాయి. వాటిని స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిలో అన్నమయ్య జిల్లా జిల్లెళ్లమంద పంచాయితీకి చెందిన జీ.సురేష్ (34), జీ అశోక్ (28), మాచిరెడ్డిపల్లికి చెందిన పందిపాటి తిరుమలయ్య ఉన్నారు. వీరిని అరెస్టు చేసి,. తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేశారు. సీఐ శ్రీనివాసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఆపరేషన్ లో అటవీ శాఖకు చెందిన సిబ్బంది కూడా పాల్గొన్నారు.

# ఎన్సిసి రెండవ యూనిట్ ను ఎంపిక చేసినందుకు దొనకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు విచ్చేసిన ఉన్నత అధికారులు

జనసముద్రం న్యూస్–(దొనకొండ ప్రతినిధి)

స్థానిక దొనకొండ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఒంగోలుకు చెందిన 34ఏ బెటాలియన్ ఉన్నత అధికారులు కే సత్యనారాయణ. లిఫ్ట్ కనాల్. మరియు మేజర్ జుబేదార్ . పుష్పరాజ్ ఆదేశాల మేరకు సంతోషి సుబేదార్ 34ఏ ఈవి నారాయణ బెటాలియన్ ఆంధ్ర ఒంగోలు వారి ఆధ్వర్యంలో ఎన్సిసి 2 యూనిట్ ను ఎంపిక చేసినందుకు స్థానిక దొనకొండ జిల్లా పరిషత్ హై స్కూల్ కు రావడం జరిగింది సత్యనారాయణ లెఫ్ట్ కనాల్ మరియు మేజర్ సుబేదార్. పుష్ప రాజా ఆదేశాల మేరకు సంతోషి సుబేదార్ 34 ఏ బెటాలియన్ ఆంధ్ర ఒంగోలు వారి ఆధ్వర్యంలో బాల బాలికలకు ఫిజికల్ టెస్ట్ మరియు ఎత్తు బరువు పలు రకాల 100 మీటర్ల పరుగు వైద్య పరీక్షలు నిర్వహించి ఎంపిక చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నత స్థాయి అధికారుల ఆదేశాల మేరకు 25 మందిని పలు రకాల పరీక్షలు నిర్వహించి రెండవ యూనిట్ ను





ఎన్సిసి బ్యాచ్ ని ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఉన్నత అధికారు లు 50 మందిని సెలక్షన్ చేయమని అధికారులకు నివేదిక పంపించడం జరిగింది వారు మొదట బ్యాచ్ గా 25 మందిని ఎంపిక చేసి రెండు బ్యాచ్ గా 25 మందిని సెలెక్ట్ చేశారు అందులో 8 మంది బాలికలను 17 మంది బాలులను ఎంపిక చేశారు ఇటువంటి యూనిట్ ఇక్కడ ఏర్పాటు చేయటం స్కూలుకు మరియు విద్యార్థిని విద్యార్థులకు చాలా ఉపయోగంగా ఉంటుందని జిల్లా పరిషత్ హై స్కూల్ సిబ్బంది తెలియజేశారు ఈ కార్యక్రమంలో సుబేదార్సంతోషిఇవినారాయణప్రధానోపాధ్యాయులు వి.విరామాంజనేయులు. నరసింహారావు పిటి మాస్టర్ శ్రీనివాసులు సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# మొక్కలు నాటి సంరక్షించాలి: టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఎం.ధారునాయక్



జనసముద్రంన్యూస్, జులై 22, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, విజయపురి సౌత్.

మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యత కూడా తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడుఎం.దారునాయక్ అన్నారు.మాచర్ల మండలం అచ్చమ్మకుంట తండాలో సోమవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా దారునాయక్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, పరిసరాల సుందరీకరణ మొక్కలను నాటి సంరక్షించడం ద్వారానే సాధ్యమవుతుందన్నారు.గత ప్రభుత్వ హయాంలో చెట్లు నరకడమేపనిగావైసీపీనేతలుపెట్టుకున్నారన్నారు.కూటమి ప్రభుత్వం లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన ప్రతి హామీని నెరవేస్తున్నారని చెప్పారు.

ఈకార్యక్రమంలోపంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, దేవలానాయక్,లక్ష్మయ్య,భగత్,దుర్గయ్య,రామ్సింగ్, జీవుల నాయక్,బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ లను బీసీ డి నుండి బీసీ ఎ లోకి మార్చాలి తహసీల్దార్ కు వినతి పత్రం అందజేత

వెల్దండ,జూలై, 23(జనసముద్రం న్యూస్)

ముదిరాజ్ కులస్తుల ను బీసీ డీ నుండి బీసీ ఎ గ్రుపులోకి మార్చా లని సోమవారం వెల్దండ తహసిల్దార్ రవి కుమార్ కు ముది రాజ్ మహాసభ నాయకు లు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భం గా ముదిరాజ్ మహాసభ నాయకులు మాట్లా డారు.కాంగ్రెస్ పార్టీ 2023 లో అధికా రంలోకి వస్తే అమలు చేసే హామీలను అభ య హస్తం లో బాగంగా ప్రకటించారు.బీసీ డి నుండి ఎ గ్రూపులోకి మార్చాలని,ముదిరాజ్ కార్పొరే షన్ కు ప్రతి సంవత్సరం 1000 కోట్ల బడ్జెట్ ను కేటాయించాలని,మత్స్య కో–ఆప రే టివ్ సొసైటీ ఏర్పా టు చేయాలని,50 సంవత్స రా లు దాటిన మత్స్య కారులకు ఆసరా పింఛన్ ను మంజూరు చేయాలని,ఉచిత చేప పిల్ల లను అంద జేయాలని,రాష్ట్ర మంత్రి మండ లి లో ముది రాజ్ కులస్తులకు అవ కాశం కల్పించా లని కోరారు.ఈ కార్య క్రమంలో ముదిరాజ్ మహాసభ నాయకులు వెంకటయ్య,శేఖర్ ,కృష్ణా ముదిరాజ్ ,మల్లయ్య,బాల్



రాజ్, మల్లేష్, ఎర్ర శ్రీను ,వెంకటేష్, నర సింహ, బాలకృష్ణ, దేవేందర్, శ్రీశైలం,యాదయ్య ,లాలయ్య, శ్రీను, మల్లేష్, విజయ్, వెంకటయ్య, ప్రశాంత్, శివ, మల్లేష్, రామకృష్ణ, గణేష్, మల్లేష్, శ్రీను, మల్లేష్, శివ, రాజు, ప్రశాంత్, నాగరాజు,తది

# లంబాడిలా ఐక్యవేదిక (లైవ్) జిల్లా ఇన్చార్జిగా జరుపుల తిరుపతి

జనసముద్రం జూలై 22: డిండి:

నల్లగొండ జిల్లా డిండి మండలం ప్రతాప్ నగర్ గ్రామానికి చెందిన జరుపుల తిరుపతి నాయక్ లంబాడీల ఐక్యవేదిక (లైవ్) నల్లగొండ జిల్లా ఇన్చార్జిగా నియమితులైనట్లు తిరుపతి నాయక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో దేవరకొండ నియోజకవర్గం ఇన్చార్జిగా పనిచేసినట్లు తెలిపారు.

జాతి కోసం తన వంతుగా పనిస్తున్నందున రాష్ట్ర సమన్వయ కర్త గుగులోత్ రమేష్,రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ కుమార్ తనపై నమ్మకంతో నల్లగొండ జిల్లా ఇంచార్జి గా నియమించినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.



# నేరరహిత సమాజమే ధ్యేయంగా అధికారులు మరియు సిబ్బంది సమిష్టి కృషి చేయాలి: కమీషనర్ సుధీర్ బాబు ఐపిఎస్..

- నేరస్తులకు కఠిన శిక్షలు పడేలా దర్యాప్తు విధానాలు
- సివిల్ వివాదాలకు పోలీసులు దూరంగా ఉండాలిలి
- రోడ్డు ప్రమాదాల విశ్లేషణ మరియు నివారణ బృందాల ఏర్పాటు



జనసముద్రం

యాదాద్రి భువనగిరి జిల్లా (ప్రతినిధి) జూలై 22 రాచకొండ కమిషనరేట్ పరిధిలోని డీసీపీలు, అదనపు డీసీపీలు, ఎసిపిలు, మరియు ఇన్స్పెక్టర్ స్థాయి అధికారులతో కమిషనర్ సుధీర్ బాబు ఐపిఎస్ గారు నేరేడ్ మెట్ లోని కమీషనర్ కార్యాలయంలో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కమిషనర్ గారు మాట్లాడుతూ రాచకొండ పరిధిలో జరిగే నేరాలను అరికట్టాలని, నేరస్తులను పట్టుకోవటంలో, నేరపరిశోధనలో, సాంకేతిక పరిజ్ఞానాన్ని మరియు సీసీటీవీ కెమెరాలను ఉపయోగించుకోవాలని అధికారులకు సూచించారు. అంతర్రాష్ట్ర దొంగల ముఠాలను వెంటాడి పట్టుకోవాలని ఆదేశించారు. రాచకొండ పరిధిలోని పాత నేరస్తుల కదలికల మీద నిఘా వేసి ఉంచాలని, వారు మళ్ళీ నేరాలకు పాల్పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తమ సమస్యలతో స్టేషన్ కు వచ్చే బాధితులతో స్నేహపూర్వకంగా నడుచుకోవాలని, విజిబుల్ పోలీసింగ్ కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. వీలైనంత తక్కువ సమయంలో బాధితుల వద్దకు చేరుకోవాలని, ఫుట్ పెట్రోలింగ్ ను మరింత ముమ్మరం చేయాలని, సైకిల్ ద్వారా కూడా పెట్రోలింగ్ నిర్వహించాలని ఆదేశించారు. ఉన్నతాధికారులు తమ పరిధిలో ఉండే స్టేషన్లను క్రమం తప్పకుండా చెక్ చేయాలని, సమర్థవంతంగా పనిచేసే అధికారులు, సిబ్బందికి ప్రోత్సాహకాలు అందిస్తామని పేర్కొన్నారు. ప్రత్యేక నైపుణ్యం, ఆసక్తి, అనుభవం ఉన్న వారికి ఆయా విభాగాల్లో పని చేసేందుకు అవకాశం ఇస్తామని తెలిపారు.

ముఖ్యంగా సివిల్ వివాదాలలో పోలీసులు పాల్గొనకూడదు అన్నారు. తమ విధి నిర్వహణలో పారదర్శకంగా, నిజాయితీగా, జవాబుదారీతనంతో ఉండాలని, చట్టపరిధిలోనే పనిచేయాలని, దర్యాప్తు నిబంధనలకు అనుగుణంగా నేర పరిశోధన జరగాలని, గరిష్ట శిక్షారేటు సాధించేలా కృషి చేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నేరస్థులు తప్పించుకోవడానికి వీలు లేని విధంగా విచారణాధికారులు, కోర్టు మానిటరింగ్ అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. త్వరితగతిన కేసుల దర్యాప్తు పూర్తి చేయాలని, నేరస్తులకు గరిష్ఠశిక్ష పడేలా బలమైన సాక్ష్యాధారాలను సేకరించాలని సూచించారు. మహిళలు, చిన్నారుల పట్ల నేరాలకు పాల్పడే వారిపై కఠిన సెక్షన్ల ప్రకారం కేసులు నమోదు చేయాలని ఆదేశించారు.

ఇతర ప్రభుత్వ శాఖలతో సమన్వయం ద్వారా రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న ప్రదేశాలను ముందుగానే గుర్తించి నివారణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లిప్రమాద విశ్లేషణ మరియు నివారణ బృందాలలిను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

డ్రగ్స్ సరఫరా మరియు వినియోగం మీద ఉక్కుపాదం మోపాలని, కేవలం ఎస్ఓటీ బృందాలు మాత్రమే కాకుండా గతంలో ఎస్ఓటీలో పనిచేసిన అనుభవం ఉన్న అన్ని విభాగాల అధికారులు మరియు సిబ్బంది డ్రగ్స్ సరఫరా చేసే ముఠాలను అరికట్టడం తమ బాధ్యతగా భావించాలని, యువత మత్తు పదార్థాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. రైతులు నష్టపోకుండా లికల్తీ విత్తనాలలిను అరికట్టాలని, అటువంటి దుకాణాల మీద దాడులు చేయాలని సూచించారు.

డిజిటల్ యుగంలో పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, సైబర్ నేరాల ద్వారా బాధితులు కోల్పోయిన డబ్బు మొత్తం రికవరీ అయ్యేలా పని చేయాలని సూచించారు. ప్రజలను సైబర్ నేరాల పట్ల అప్రమత్తం చేసేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. మహిళా సంరక్షణ కోసం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, షీ టీమ్స్ బృందాలను మరింత బలోపేతం చేయాలని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో డీసీపీ యాదాద్రి రాజేష్ చంద్ర ఐపీఎస్, డీసీపీ ఎల్ బి నగర్ ప్రవీణ్ కుమార్ ఐపిఎస్, డీసీపీ ఎస్బి కరుణాకర్, డీసీపీ క్రైం అరవింద్ బాబు, డీసీపీ మహేశ్వరం సునీత రెడ్డి, డీసీపీ ఉమెన్ సేఫ్టీ ఉషా విశ్వనాథ్, మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అర్బన్ కాలనీ డెవలప్ మెంట్ కమిటీ ఎన్నిక



యాదాద్రి భువనగిరి జిల్లా
జులై. 22, భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ భువనగిరి స్థానిక దుంపల మల్లారెడ్డి భవనంలో ఆదివారం రోజున అర్బన్ కాలనీ డెవలప్ మెంట్ కమిటీని నూతనంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీ ఎన్నికకు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఆసియా ఖండంలోని అతిపెద్ద కాలనీగా పేరు తెచ్చుకున్న భువనగిరి మున్సిపాలిటీ లోని అర్బన్ కాలనీ సమస్యలకు నిలయంగా మారి కాలనీవాసులను అనేక ఇబ్బందులకు గురిచేస్తుంది. పాలించే పాలకులు ఎన్నికల సమయంలోనే కాలనీలో పర్యటన చేసి ఎన్నికల అనంతరం కాలనీ అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి లేకుండా వ్యవహరిస్తున్నారని వారు అన్నారు. కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్య, వీధిలైట్ల సమస్య, కాలనీ నుండి భువనగిరి పట్టణానికి వెళ్లే రైల్వే అండర్ పాస్ సమస్య ఉందని దీనిపై ఎవరు పట్టించుకునే పరిస్థితి లేదని ఈ కమిటీ ద్వారా అర్బన్ కాలనీ అభివృద్ధికై దఫలవారీ కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు అన్నారు. అర్బన్ కాలనీ డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షులుగా ఎస్ కే రియాజ్,ప్రధాన కార్యదర్శిగా ఆర్ తరుణ్,ఉపాధ్యక్షులుగా వి సంజయ్,ఎ శివకుమార్,సహకార్యదర్శులుగా కె విక్రమ్,ఎస్ డి అజీమ్ బాబా,కోశాధికారిగా పి వెంకటేష్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

# నిధులు విడుదల చేయాలని ఎంపీడీవో కు వినతి పత్రం అందజేసిన సర్పంచులు.



సంగారెడ్డి జిల్లా ఝరసంగం మండలం
జనసముద్రం ప్రతినిధి:– కథనం 22జులై.
ఝరసంగం:–మండలం పరిధిలో వివిధ గ్రామాల సర్పంచులు మండల్ పరిషత్ ఎంపీడీవో సుధాకర్ కు వినతి పత్రం, అందజేశారు. వారు మాట్లాడుతూ గత సర్పంచులు గా ఉన్నప్పుడు అప్పులు చేసి మరి తుచ తప్పకుండా అనేక అభివృద్ధి పనులు కార్యక్రమాలు చేపట్టిన పెండింగ్ బిల్లులు గత 20 నెలలు గడచిన, కానీ బిల్లులురావడం లేదు. అన్ని తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నామని, సర్పంచ్లు ఆవేదన వ్యక్తం చేస్తూ, ఎంపీడీవోకు సమస్యలు వివరించారు, స్టేట్ ఫైనాన్స్ బిల్లులు ఎంబీ రికార్డులో పొందుపరిచిన బిల్లుల, నిధులు, వెంటనే విడదల చేయాలని వివిధ గ్రామాల సర్పంచులు కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటేశం, మాజీ ఎంపీపీ సంగమేశ్వర్ పాటిల్, శ్రీ కేతకి సంగమేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ నరసింహ గౌడ్, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు జగదీశ్వర్, వివిధ గ్రామల సర్పంచ్లు కృష్ణ, బస్వరాజ్, అమర్జిత్, బస్వరాజ్, శ్రీనివాస్ రెడ్డి, సంగారెడ్డి, ఫారుక్ పటేల్, శివరాజ్ పాటిల్, సత్యనారాయణ రెడ్డి, ఉపసర్పంచ్లు మాణిక్యం యాదవ్, శ్రీనివాస్, శివశంకర్ యాదవ్, ఉమేష్ పాటిల్, తదితరులు పాల్గొన్నారు.

# బాలికల గురుకుల పాఠశాల కళాశాలలను ఆకస్మికంగా సందర్శించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి






దామరచర్ల మండలం.జూలై 22.
(జనసముద్రం న్యూస్):
దామరచర్ల మండల కేంద్రంలోని తెలంగాణ గిరిజన గురుకుల పాఠశాల కళాశాలలలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి,ఎంఈఓ బాలాజీ నాయక్ తో కలిసి ఆకస్మికంగా సందర్శించారు, హాస్టల్ లోని డైనిన్ హాల్ లో మధ్యాహ్న బోజనాల నాణ్యతను పరిశీలించారు,రోజు వారి బోజన పట్టికలోని పదార్థాలు అన్ని సక్రమంగా వస్తున్నాయా లేదాఅనివిద్యార్థులతోమాట్లాడిఅడిగితెలుసుకున్నారు, అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసి పాఠశాల,కళాశాలలోనిక్లాస్ రూములను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి క్లాస్ రూములలో ఉన్న సదుపాయాలు విద్యార్థుల అవసరాలను అడిగి తెలుసుకున్నారు,అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి ఒక్కరూ నేను నా మిర్యాలగూడ అనే కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి వారి విద్యా సంవత్సరం పూర్తయ్యే వరకు దాని సంరక్షణ బాధ్యత తీసుకోవాలి అని కోరారు,ఇట్టి సందర్భంగా మొక్కల యొక్క ప్రాధాన్యత,మిర్యాలగూడ నియోజకవర్గ పర్యావరణం,కాలుష్యంపైవిద్యార్థులకువివరించారు, అలాగే విద్యార్థులకు ఎలాంటి అవసరాలు ఉన్నా తమను సంప్రదించాలని మేము ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు,మంచిగా చదువుకొని నేను నా మిర్యాలగూడ అని గర్వంగా చెప్పుకునే విధంగా ఎదగాలిఅని అన్నారు,అనంతరం పాఠశాల,కళాశాల హాస్టల్ యాజమాన్యంతో మాట్లాడి పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించాలని మెనూ లో ఉన్న ప్రతీ ఒక్కటి వారికి అందించాలని పోషకాహారం అందించినప్పుడేపిల్లలు ఆరోగ్యంగా ఉండి మంచిగా చదువుకుంటారని అన్నారు,విద్యార్థులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి దరఖాస్తుల స్వీకరణ



యాదాద్రి భువనగిరి జిల్లా
జులై. 22,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ కలెక్టర్ బెన్ షాలోమ్ ప్రజల నుంచి 59 దరఖాస్తులు స్వీకరించారు. ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యతనివ్వాలని,ఎలాంటి పెండింగ్ లేకుండా వేగంగా పరిష్కరించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం.ఏ.కృష్ణన్,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ పాల్గొన్నారు.

# ఉద్యోగాన్ని ఉద్యమంగా చేయండి.

- ప్రిన్సిపల్ లచ్చయ్యను ఘనంగా సన్మానించిన...
- టి జి పి ఏ రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్ (ప్రభు)




జనసముద్రం న్యూస్ ప్రతినిధి కరీంనగర్ 22: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక్ పాఠశాల / కళాశాల రుక్మాపూర్ నుండీ ఇటీవల బదిలీపై సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల/ కళాశాల జమ్మికుంటకు వచ్చిన ప్రిన్సిపల్ లచ్చయ్య ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి , పూల బోకేను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

**ఈ సందర్భంగా ప్రభు మాట్లాడుతూ**

గత రెండు సంవత్సరాలు నుండి పిల్లలకు నాణ్యమైన విద్య అందమైన భోజనం, వైద్య సౌకర్యాలు, సదుపాయాలు , విద్యార్థుల క్రమశిక్షణ అందక వారి తల్లితండ్రులకు అష్ట కష్టాలు పడ్డారని తెలుపుతూ, అనేక అంశాలపై గంటపాటు సుదీర్ఘంగా చర్చించి తమ దృష్టికి వచ్చిన సమస్యలపై ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకువెళ్లారు, గతంలో సైనిక్ స్కూల్ రుక్మాపూర్ లో ప్రిన్సిపల్ గా చేసిన అపార అనుభవాన్ని విద్యార్థులకు అందించి ఆకాశమే హద్దుగా క్రమశిక్షణతో కూడిన నైపుణ్యాన్ని పెంపొందిస్తూ ఉన్నతంగా తీర్చిదిద్దాలని విద్యారుల తల్లిదండ్రుల కళలను సాకారం చేసే విదంగా చేయాలని కోరారు. విద్యార్థులు ప్రహరీ గోడ నుండి పారిపోతున్నారని తమ దృష్టికి ప్రిన్సిపల్ తీసుక రాగ వెంటనే స్కూల్ / కాలేజీ భవన యజమాని ప్రతాపరెడ్డిని తక్షణమే పిలిపించి పెన్సింగ్‌వేయాలనివిజ్ఞప్తిచేయగాతక్షణమే సానుకూలంగా స్పందించి విద్యార్థులకు కావలసినవన్నీ చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో టీ. జి. పి. ఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు, నిజ నిర్ధారణ కమిటీ కన్వీనర్ దార మదు, జిల్లా నాయకులు కుమ్మరి రమేష్, దాసారపు శ్రీనివాస్, ఎలాగందుల రత్నాకర్, వాసాల కుమార్,
పి ఈ టీ లు సుమన్, రాజేందర్ లు పాల్గొన్నారు.

# ఘనంగా మహాకవి దాశరథి కృష్ణమాచార్యులు జయంతి వేడుకలు



తుంగతుర్తి ప్రతినిధి జులై 22 జనసముద్రం న్యూస్
సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మహాకవి దాశరథి కృష్ణమాచార్యులు జయంతి వేడుకలను తాటికొండ సీతయ్య ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. నిజాం ప్రభువును ఎదిరిస్తూ అనేక పోరాటాలు చేసి రచనలు రచించారని, నా తెలంగాణ కోటి రతనాల వీణ అని గర్వంగా ప్రకటించి ఈనాటి ఉద్యమానికి ప్రేరణనందించిన మహనీయుడని కొనియాడారు. దాశరథి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో..... బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, పట్టణ అధ్యక్షుడు గోపగాని శ్రీనివాస్ గౌడ్, బొంకూరి శ్యామ్, లకావత్ యాకు నాయక్, తడకమళ్ల రవికుమార్, మల్లెపాక వెంకన్న, గునిగంటి సంతోష్ గౌడ్, కొండగడుపుల వెంకటేష్,బొజ్జ సాయికిరణ్, గోపగాని వెంకన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య



కామేపల్లి ,జనసముద్రం జులై 22: ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యమని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. సోమవారం కామేపల్లి రైతు వేదికలో 55 కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అదేవిధంగా బాధితులకు బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం దిశగా ప్రభుత్వం ముందు సాగుతుందని చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే బాధ్యత సీఎం రేవంత్ రెడ్డి నేను చేసిన అవినీతికి అంతే లేకుండా పోయిందని ఆరోపించారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైన వారి మ్యాజిమిస్తూ వాటిని అధిగమిస్తూ తమ ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. అనంతరం ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న సిపిఎం పార్టీ జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ ను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బానోత్ సునీత రామదాసు,డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, ఎంపీటీసి సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య,గబ్రు నాయక్ ,సునీత లక్ష్మీనారాయణ, తహసిల్దార్ సుధాకర్ ఎంపీడీవో జి రవీందర్ ఎస్సై సాయికుమార్ మండల అగ్రికల్చర్ ఆఫీసర్ బి తారా దేవి పలు శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా శివకుమార్ జన్మదిన వేడుకలు



యాదాద్రి భువనగిరి జిల్లా జూలై. 22,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ బీబీనగర్:–భువనగిరి అసెంబ్లీ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సోమ శివకుమార్ జన్మదినం సందర్భంగా సోమవారం రోజున శివకుమార్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేయించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్,బీబీనగర్ తాజా మాజీ ఎంపిటిసి–2 గోలి నరేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కో –ఆర్డినేటర్ లోకాదాస్ ఉప్పలయ్య,కాంగ్రెస్ పార్టీ ఆదివాసి గిరిజన విభాగం మండల అధ్యక్షులు మూడవత్ రాజేందర్ నాయక్,యువజన కాంగ్రెస్ నాయకులు నిఖిల్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# జన్నారం మండలంలోని గ్రామపంచాయతీలకు గ్రహణం



జన్నారం మండల విలేఖరి జన సముద్రం న్యూస్ జులై22:మంచిర్యాల జిల్లా ఖానాపూర్ నియోజకవర్గం జన్నారం మండలంలోని గ్రామపంచాయతీలకు కాంగ్రెస్ పాలనలో గ్రహణం పట్టిందని బీజేవైఎం మండల అధ్యక్షులు ముదుగు ప్రవీణ్ విమర్శించారు. జన్నారం మండలంలో 29 గ్రామపంచాయతీ లలో కాంగ్రెస్ పాలనలో పంచాయతీరాజ్ వ్యవస్థ కుప్ప కూలిందని అన్నారు సర్పంచుల ఎన్నికలు నిర్వహించకపోవడంతో పాలన కుంటుపడిందని అన్నారు . రాజ్యాంగంలో 73 వ సవర్ణ ప్రకారం సకలంలో ఎన్నికలు జరపాల్సిన ప్రభుత్వం ప్రకటనలకే పరిమితమవుతుందని అన్నారు.

# భువనగిరిలో అర్ధరాత్రి టచ్ మొబైల్ షాప్ లో చోరీ




యాదాద్రి భువనగిరి జిల్లా జులై. 22,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణంలో కొత్త బస్టాండ్ సమీపంలోని టచ్ మొబైల్ షాప్ లో ఆదివారం అర్ధరాత్రి చోరీ జరిగింది. షాపులో ఉన్న మొబైల్స్,నగదును దోచుకెళ్ళారు. షాప్ యజమాని నక్కల చిరంజీవి మాట్లాడుతూ సుమారు రూ. 30 లక్షల విలువగల మొబైల్స్ ను ఎత్తుకెళ్లారని తెలిపారు. భువనగిరి పట్టణ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు

# భువనగిరి మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశం




యాదాద్రి భువనగిరి జిల్లా జూలై. 22,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భువనగిరి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,కమిషనర్ రామానుజుల రెడ్డి ఆధ్వర్యంలో కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. 37 అంశాలకు గాను అన్ని అంశాలను ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన కౌన్సిల్ సభ్యులు పట్టణంలో మౌలిక వసతులు కల్పించుటకు గాను సుమారు 3కోట్లతో అన్ని వార్డులలో అభివృద్ధి పనులను చేపట్టనున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు,మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# అసైన్డ్ పోడు రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

## సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం




దామరచర్ల మండలం.జులై 22.(జనసముద్రం న్యూస్): సంవత్సరాల తరబడి పోడు భూములు కొట్టుకొని జీవనం సాగిస్తున్న రైతులందరికీ పట్టాలు ఇవ్వాలని పోడుపోడు రైతుల సమస్యలను పరిష్కరించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.దామరచర్ల మండల కేంద్రంలో సిపిఐ మండల కౌన్సిల్ సభ్యులు పోలేపల్లి ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు,ఇట్టి సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం మాట్లాడుతూ గత ప్రభుత్వం అసైన్డ్ పోడు రైతుల పట్టాలివ్వకుండా వాళ్ల మీద అక్రమ కేసులు బనాయించి భూమిని గుంజుకునే ప్రయత్నం చేసిందని ధరణి పేరుతో రైతులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు,తరతరాలుగా భూమి కబ్జా మీద ఉన్న రైతులకు కూడా పట్టాలు లేవు భూమిపై కబ్జా మీద ఉన్న రైతులందరికీ పట్టాలు ఇవ్వాలని కోరారు.కేంద్ర ప్రభుత్వం కార్పొరేటు అనుకూల విధానాల అవలంబిస్తూ కార్మిక రైతు వ్యతిరేక చర్యలకు పాల్పడుతుందని దేశంలో మత విద్వేషాలు రెచ్చగొట్టి దేశంలో మౌలిక సమస్యలు నిరుద్యోగం పేదరికం అవినీతిని అరికట్టడంలో విఫలమైందని అన్నారు,రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని ఈ బడ్జెట్లో రేషన్ కార్డులు,వృద్ధాప్య పెన్షన్లు పరిష్కరించాలని కోరారు.ఈ ప్రాంతంలో నిర్మిస్తున్న యాదాద్రి థర్మల్ కేంద్రంలో స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు,ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలకు సన్నతము కావాలని అన్నారు.ఇట్టి సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు,మండల కార్యదర్శి ధీరావత్ లింగా నాయక్,సహాయ కార్యదర్శులు కోటయ్య శాంత,ఆదర్శపాఠశాల చైర్మన్ ధీరావత్ బుజ్జి,పేరుపొంగు లక్ష్మయ్య,ఉషా నాయక్,డి చిన్న,డి శ్రీకాంత్,పేరుపొంగు నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందిన ఉపాధ్యాయురాలికి ఘనంగా సన్మానం



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ జులై 22

ప్రాథమిక పాఠశాల కంబాలపల్లి లో ఎస్జీటీగా పనిచేస్తున్న శ్రీమతి వేమిశెట్టి లక్ష్మీ గారి పదవి విరమణ సన్మానోత్సవ కార్యక్రమాన్ని కంబాలపల్లి ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు.

పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి గుగులోతు లక్ష్మీ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మండల నోడల్ ఆఫీసర్ శీలం వెంకటేశ్వర్లు కంబాలపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రమేష్ బాబు, టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు చుంచు శ్రీశైలం, యుటిఎఫ్ రాష్ట్ర సెక్రెటరీ మల్లారెడ్డి, టి పి టి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బి రమేష్, టి పి టి ఎఫ్ మహబూబాబాద్ మండల అధ్యక్షులు రాచకొండ ఉపేందర్, ప్రధాన కార్యదర్శి సజ్జన విద్యాసాగర్, పిఆర్టియు మండల ప్రధాన కార్యదర్శి భూక్యరాంజి పాల్గొని వారు మాట్లాడుతూ వేమిశెట్టి లక్ష్మీ ప్రైవేట్ పాఠశాలలో 10 సంవత్సరాలు, ప్రభుత్వ ఉపాధ్యాయురాలుగా 22 సంవత్సరాలు ఉపాధ్యాయురాలిగా పనిచేసి ఎంతోమంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పారని అన్నారు. వేమిశెట్టి లక్ష్మీ అంకితభావంతో పనిచేసే వృత్తికి గౌరవం తీసుకొచ్చారని ఆమెను కొనియాడారు. ఇంకా ఈ కార్యక్రమంలో కంబాలపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఆవునూరి, రవి సువర్ణ,రాధిక,కవిత మరియు జడ్పీహెచ్ఎస్కంబాలపల్లి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు కంబాలపల్లి కాంప్లెక్స్ లో పనిచేస్తున్న వివిధ పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, శ్రీమతి వేమిశెట్టి లక్ష్మీ కుటుంబ సభ్యులు, స్నేహితులు మరియు కంబాలపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# తహశీల్దార్ కు వినతిపత్రం అందజేత



యాదాద్రి భువనగిరి జిల్లా
జూలై.22,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భూదాన్ పోచంపల్లిలో బిజెపి ఓబీసీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు భూదాన్ పోచంపల్లి మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు.కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన బీసీ డిక్లరేషన్ హామీని అమలు చేయాలని బిజెపి ఓబీసీ మోర్చా పోచంపల్లి టౌన్ ప్రెసిడెంట్ గంగాపురం శ్రావణ్ గౌడ్ డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ చిన్న కృష్ణ మరియు బిజెపి శ్రేణులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ వివరాలను తనిఖీ చేయించుకుంటున్న రైతులు



జన్నారం మండల విలేకరి
జనసముద్రం న్యూస్ జులై 22

మంచిర్యాల జిల్లా ఖానాపూర్ నియోజకవర్గం జన్నారం మండలంలోని క్లస్టర్ పరిధిలో ఉన్న రైతులు రైతు రుణమాఫీ కి సంబంధించిన వివరాలను తనిఖీ చేయించుకుంటున్నారు .ఎన్నికల హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం మూడు రోజుల క్రితం రైతు రుణమాఫీ చేసిన విషయం తెలిసిందే అయితే బ్యాంకు ఖాతాలలో రుణమాఫీ డబ్బులు ఏ ఈ ఓ త్రి సంధ్య వద్ద వివరాలను తనిఖీ చేయించుకుంటున్నారు.

# లిమ్రా మెడికల్ ఫార్మసీ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీ బాలు నాయక్



జనశముద్రం దేవరకొండ మండలం
నల్గొండ జిల్లా జులై : 22

దేవరకొండ పట్టణంలోని మీనాక్షి చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన లిమ్రా మెడికల్ ఫార్మసీ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై, లిమ్రా మెడికల్ ఫార్మసీ షాప్ ను ప్రారంభించి,షాప్ యజమానికి శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ . అనంతరం ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించారు.ఈకార్యక్రమంలోమైనార్టీనాయకులు,నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,కాంగ్రెస్ పార్టీ నాయకులు నారాయణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వయస్సు సడలింపుతో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

## కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో నిరుద్యోగుల కోరికలు నెరవేర్చాలి





జనసముద్రం జమ్మికుంట
(టౌన్) న్యూస్ ప్రతినిధి: 22 జూలై

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగులు ఉద్యోగం నోటిఫికేషన్ల కోసం ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే.రాబోయే ఉద్యోగ నోటిఫికేషన్ లలో వయస్సుమినహాయింపుతో ఉద్యోగాల భర్తీ నిమిత్తమై నోటిఫికేషన్లు జారీ చేయాలని పెద్ద మొత్తంలో నిరుద్యోగులుకోరుతున్నారు.తెలంగాణరాష్ట్రప్రభుత్వానికి విజ్ఞప్తులు చేస్తున్నారు.

కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో మన ఉద్యోగాలు మనమే చేసుకుందాం.. అనే ధోరణిలో ప్రభుత్వం నడవాలని కోరుతున్నారు. నిరుద్యోగులను తన కళ్ళల్లో పెట్టుకుని చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరుతున్నారు. ఈ విషయమై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని వయస్సు సడలింపు తో ఉద్యోగ నోటిఫికేషన్లను జారీ చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందనిగుర్తు చేశారు. గత బి.ఆర్.ఎస్. ప్రభుత్వంలో నోటిఫికేషన్లు లేకపోవడంతో వయస్సు మీరడంతో ఉద్యోగాలకు దూరమయ్యామని నిరుద్యోగులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.

ప్రస్తుతం నిరుద్యోగ వయోపరిమితిని 45-48 సంవత్సరాలకు పెంచాలని "డిమాండ్" చేస్తున్నారు. ఆ పైబడిన నిరుద్యోగులకు ప్రతినెలా నిరుద్యోగ భృతి చెల్లించాలని కోరుతున్నారు. ఎక్కువ మొత్తంలో విద్య, వైద్య రంగాలలో మరియు పంచాయతీరాజ్ శాఖ, రెవిన్యూ విభాగాలలో ఖాళీల వివరాలను సేకరించి వీలైనంత త్వరగా జాబ్ నోటిఫికేషన్ లను విడుదల చేయాలి.

లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

# మానుకోట ముద్దుబిడ్డ ..అభ్యుదయ కవి, రచయిత..దసారథి కృష్ణమాచార్యులు జయంతి




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ జూలై 22

మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు లో దసారథి కృష్ణమాచార్యులు విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించిన మహబూబాబాద్ మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు ముంజాల రాజేందర్ గౌడ్ గౌడ సంఘం జేఏసీ కన్వీనర్ జెరిపోతుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు

ముంజాల రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ దసారథి నిజం నిరంకుశ పాలనకు వ్యతిరేకం గా తన రచన పదజాలం తో ప్రజలను ఉతేజ పరచి ప్రజలల్లో ఉద్యమ అగ్ని నీ రగిలించిన కవి దసారథి నా తెలంగాణ కోటి రాతనలా విణా.. అని తెలంగాణ ప్రజలను నిజం నిరంకుశ పాలన పైన నిజం ను ఒక పిశాచి గా ప్రజలను ఉతేజ పరిచారు.. దసారథి గారు 1925జులై 22నా చిన్న గూడూరు లో జన్మిచారు దసారథి అక్కడ దొరలు ఆయన కుటుంబన్ని అనేక బాధలకు గురించేసినారు

వారు ఖమ్మం కు పోయి స్థిరపడినారు.. అతను మను కోట ను వదలకుండా 1944లో బయ్యారం లో ఆంధ్ర మహాసభ పెద్ద ఎత్తున సభ పెట్టి నిజం పాలనను తన కవిత్వం తో రచనలతో ప్రజలను పోరాట దిశగా, ఉద్యమం దిశగా అగ్ని జ్వాలాలు రగిలించారు.బయ్యారం సభ తరువాత దసారథి నీ అరెస్ట్ చేసి నెల్లికుదురు పోలీస్ స్టేషన్ ఠానా లో వేసి చిత్రహింశాలకు గురించేసారు.. దసారథి నీ చంపాలని ఉదేశం తో చూస్తుంటే దసారథి ఒక వంట మనిషి సహాయం తో తప్పించు కొని అతను కొండ్డలు కొనలు వెంబడి ఉండీ రెండు సంవత్సరాలు ఆజ్ఞతం లో ఉండీ 1947వరంగల్ లో పెద్ద సభ పెట్టారు అప్పుడు తిరిగి ఆ సభలో పాల్గొన్నారు.. తరువాత దసారథి నీ అరెస్ట్ చేసి నిజామాబాద్ జైలు లో వేశారు.. అతను జైలు గోడల మధ్యనే కవిత్వాలు రాసాడు.. బొగ్గు తో జైలు గోడల పైన తన కవిత్వం రాసే వాడూ దసారథి 1948 సెప్టెంబర్ 17నా తెలంగాణ కు విముక్తి తరువాత జైలు నుండి విడుదల అయ్యాడు

అతడు జైలు లోనే రచన లు చేసాడు.. అగ్నిధారా, రుద్రవీన, తిమిరంలో సమరం అనేక గొప్ప కావ్యాలు రాసాడు

అతను రాసిన,..అ చల్లని సముద్ర గర్భం పాట చాలా ఫామ్ ఆఇంది

అతనికి మహాకవి, సింహ కవి, అభ్యుదయ కవి, యువ చక్రవర్తి వంటి బిరుదులు అతని సొంతం 1972 లో అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ దసారథి కి జాతియోధ్యమా రాతసారధిగా గుర్తించి ఆయనకు తామ్రా పత్రం తో సన్మానిచ్చింది

దాశరథి కృష్ణమాచార్యులు తన కవిత్వం రచనలు పాటలతో తెలుగు రాష్ట్రాలలో అందరికీ ఆదర్శంగా నిలిచారు

# దాశరథి కృష్ణమాచార్య 99వ జయంతి ఉత్సవాల్లో పాల్గొనీ వారి యొక్క విగ్రహానికి పూలమాల వేసిన ఎమ్మెల్యే



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జన సముద్రం న్యూస్ జూలై 22

దాశరథి కృష్ణమాచార్యుల వారి 99వ జయంతి ఉత్సవ వేడుకలో పాల్గొని వారి యొక్క విగ్రహానికి పూలమాల వేసిన వారి యొక్క ఉద్యమ స్ఫూర్తిని మనసులోస్మరించుకున్నమహబూబాబాద్శాసనసభ్యులు శ్రీడాక్టర్ భూక్యా మురళి నాయక్ డోర్నకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్, రామచంద్రు నాయక్ ఎమ్మెల్యే మాట్లాడుతూ దాశరథి కృష్ణమాచార్య 1925 జూలై 22 న మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు గ్రామంలో జన్మించాడు. ప్రస్తుతం ఈ గ్రామం మహబూబాబాద్ జిల్లాలో ఉంది. బాల్యం ఖమ్మంజిల్లా మధిరలో గడిచింది. ఉర్దూలో మెట్రిక్యులేషను, భోపాల్ విశ్వవిద్యాలయం నుండి ఇంటర్మీడియెట్, ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఇంగ్లీషు సాహిత్యంలో బి.ఎ చదివాడు. సంస్కృతం,ఆంగ్లం,ఉర్దూభాషల్లో మంచి పండితుడు. చిన్నతనంలోనే పద్యం అల్లటంలో ప్రావీణ్యం సంపాదించాడు. ప్రారంభంలో కమ్యూనిస్టు పార్టీ సభ్యుడిగా ఉండి రెండో ప్రపంచయుద్ధం సమయంలో ఆ పార్టీ వైఖరి నచ్చక ఆ పార్టీ నుంచి బయటకు వచ్చి హైదరాబాదు సంస్థానంలో నిజాం అరాచక ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమంలో పాలుపంచుకున్నాడు

వారి యొక్క ఉద్యమ స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శనీయంగా ఉందన్నారు వారి యొక్క పోరాట ప్రతిభ నవతరానికి దిక్సూచి అన్నరు ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ మండల అధ్యక్షులు పట్టణ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ నాయకులు కార్యకర్తలు

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ జూలై 22

మహబూబాబాద్ జిల్లా స్థానిక జడ్పీహెచ్ఎస్ కంకర్బోర్డు పాఠశాల నందు1976-1977 విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థిని విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సాయి కన్వెన్షన్ హాల్ నందు జరిగింది. మనవళ్ళతో మనవరాలతో సంతోషంగా గడిపే సమయం లో 47 సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత వారి గురువులు మరియు తోటి మిత్రులతో కలవడం అత్యంత ఆనందయమ క్షణాలను ఆస్వాదించారు.ఈ సమయంలో అందరం కలిసి మిత్రుల పలకరింపులతో మాట్లాడేటప్పుడు ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని ఈ జన్మలో పూర్వ మిత్రులందరిని కలవడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాం అని వారు తెలియజేశారు.

ఈ కార్యక్రమానికి నాయని వెంకటరెడ్డి అధ్యక్షత వహించగా ముందుగా గురువుల చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం స్వర్గస్తులైన వారి మిత్రులకు సంతాపం ప్రకటించారు.

ఈకార్యక్రమంలోఆసమయంలోతమకువిద్యానందించిన గురువులకు గురుపూర్ణిమ సందర్భంగా వారిని సత్కరించి వారి ఆశీర్వాదములు తీసుకున్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎంఎల్ఏ మురళి నాయక్ సతి సమేతంగా పాల్గొనగా విద్యార్థుల బృందం వారిని టపాసులతో ఆహ్వానించి వారికి నూతన వస్త్రాలు బహుకరించారు.అనంతరం ఎంఎల్ఏ మురళి నాయక్ చేతుల మీదుగా గురువులకు కూడా నూతన వస్త్రాలు అందించారు.

ఈ కార్యక్రమంలో వారికివిద్యనందించినగురువులు డి సత్యనారాయణ, దర్గయ్య, రమేశ్చందర్ రెడ్డి, సత్యనారాయణ తో పూర్వ విద్యార్థులు గుడ్ల రవి రాజు గౌడ్ రామారావు కిష్టయ్య ఆర్ వెంకటరమణ వి వెంకటరమణ శ్రీరంగం వెంకటేశ్వర్లు ఓంజి రవి రంగా నరసింహారావు రమాదేవి అమీర్ రషీద్ అను రాధా ఉప్పల అమృతయ్య వెంకట్ రెడ్డి విజయలక్ష్మి మరియు తదితరులు పాల్గొన్నారు

# విద్యా శాఖ నింబంధనలు తుంగలో తొక్కుతున్న డీఈవో రామారావు సస్పెండ్ చేయాలి



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జన సముద్రం న్యూస్ జూలై 22

ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు నిరసన ఉపాధ్యాయులను అక్రమంగా డిప్యూటేషన్ల మీద కార్యలయంలో కార్క్ గా పనులుప్రైవేట్ పాఠశాలలకు వత్తసు పలుకున్న డిఇఓ రామారావుఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ పట్ల మధు ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు సూర్య ప్రకాశ్,జ్యోతి బసు,సింహాద్రి, రాకేష్,సంజయ్ తదితరులు పాల్గొన్నారు



## ఐటీడీఏ ద్వారా వచ్చిన భూములకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇప్పించాలని కలెక్టర్ ను కోరినబోడ రమేష్ నాయక్ లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడుమహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ జూలై 22
మహబూబాబాద్ జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో పాల్గొని రమేష్ నాయక్ మాట్లాడుతూ మహబూబాబాద్ మండలం వీఎస్ లక్ష్మీపురం గ్రామం హజారియా తండా కు చెందిన లంబాడి కుటుంబాలకు 2008వ సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం భూమి కొనుగోలు పథకం కింద వి ఎస్ లక్ష్మీపురం రెవిన్యూ పరిధిలో సర్వేనెంబర్ 260 లో ఎ 3.22 గుంటలు, 345/ఎ లో 6 ఎకరాల భూమిని ఎకరం 60000 చొప్పున మొత్తం తొమ్మిది 9.22 ఎకరాలకు ఐదు లక్షల 73 వేల రూపాయలు చెల్లించి పేద గిరిజన రైతులకు రిజిస్ట్రేషన్ చేయించడం జరిగింది కానీ భూమి అమ్మిన రైతులు తన అంగ బలం రాజకీయ



బలం ఆర్థిక బలాన్ని ఉపయోగించి మాజీ ప్రజా ప్రతినిధుల అండదండలతోటి ఆ భూమిని గిరిజన పేద లంబాడి రైతులకు అప్ప చెప్పకుండా అతనే సాగు చేసుకుంటున్నాడు ఈ విషయంపై గత పది సంవత్సరాల పాటు జిల్లా కార్యాలయం, ఐటీడీఏ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న కూడా అధికారులు పట్టించుకోవడం లేదు. అధికారులు అవినీతికి పాల్పడి వారిచే డబ్బులు తీసుకుంటూ మమ్ములను మోసం చేస్తున్నారు మా భూముల పై మేము పోతే మాపైన క్రిమినల్ కేసులు నమోదు చేపిస్తున్నారు. అట్టి సి సి నెంబర్ 400/2023. మమ్ములను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. కావున కలెక్టర్ గారు దీనిపై స్పందించి వెంటనే ఐటీడీఏద్వారా గిరిజన కుటుంబాలకు కేటాయించిన భూములను గిరిజన లంబాడి కుటుంబాలకు స్వాధీనపరిచిపట్టాదారుపాసుపుస్తకాలు ఇప్పించాలని కోరారు
ఈ కార్యక్రమంలో పద్మ, గంసి, బాలకృష్ణ, రవీందర్, రవి నాయక్, భూ బాధితులు తదితరులు పాల్గొన్నారు

## సిపిఎం నాయకుల పై పెట్టిన అక్రమ కేసు కొట్టివేతమడుపల్లి, జిగుమాడు, ఇల్లందులపాడు గ్రామపంచాయతీలను మధిర మున్సిపాలిటీ కలపొద్దని పోరాట ఉద్యమ కేసులు

♦ప్రజా పోరాటాలు చేస్తున్న వారిపై అక్రమ కేసులు పెట్టి పోరాటాలు ఆపలేర్రు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు..

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర జూలై 22
సిపిఎం నాయకుల పై పెట్టిన అక్రమ కేసును ఈరోజు మధిర కోర్టులో కొట్టు వేయడం జరిగింది. గత8సంవత్సరాలక్రితంమడుపల్లిగ్రామపంచాయతీని మున్సిపాలిటీలో విలినం చేయొద్దని చేసిన పోరాటానికి బదులుగా సిపిఎం నాయకులు పై మధిర టౌన్ పోలీస్ స్టేషన్లో 13 మందిపై పెట్టిన కేసు, ఫైనల్ జడ్జిమెంట్ ఇవ్వటం జరిగింది. ఈ జడ్జిమెంట్లో జడ్జిగారు ఈ కేసును తప్పుడు కేసుగా భావించి కొట్టివేయటం జరిగింది.
ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజల కోసం, ప్రజా పోరాటాలు చేస్తున్న వారిపై అక్రమ కేసులు పెట్టి పోరాటాలు ఆపలేరని ప్రజల కోసం పోరాడుతున్న ఉద్యమకారులపై అక్రమ కేసులు పెట్టొద్దని ఆయన సందర్భంగా పోలీసు వారికి విజ్ఞప్తి చేశారు.



కొత్తగా రూపొందించిన నూతన చట్టాలు ఉద్యమకారులను మరింత అణిచివేసే విధంగా ఉన్నాయనిచట్టాలుపేద ప్రజలకు ఉపయోగపడేవిగా ఉండాలన్నారు.అదేవిధంగా మధిర మున్సిపాలిటీలో మడుపల్లి, జీలుగుమాడు, ఇల్లందలపాడు గ్రామ పంచాయతీలను మునిసిపాలిటీలో కలిపి ఆ గ్రామ ప్రజలపై అధిక పన్నులు మోపుతున్నారని, రోజు పని చేస్తేనే పూట గడవని ఈ గ్రామ ప్రజలకు గ్రామీణ ఉపాధి పథకాన్ని దూరం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మధిర మున్సిపాలిటీలో కలిపిన ఆ గ్రామ ప్రజల జీవన విధానంలో, వసతుల్లో మార్పు రాకపోగా అధిక బారాలతో తల్లడిల్లుతున్నారని విచారణ వ్యక్తం చేశారు.
ఈ కేసులో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులూ మాచర్ల భారతి, జిల్లా కమిటీ సభ్యులు మేరుగు సత్యనారాయణ,జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు, పట్టణ,మండల కార్యదర్శులు మండవ ఫణింద్ర కుమారి, మందా సైదులు, మాజీ పట్టణకార్యదర్శి పాపినేని. రామ నర్సయ్య,డివైఎఫ్ఐ జిల్లాఅధ్యక్షులుమద్దాలప్రభాకర్,ఎస్.నాగేశ్వరరావు, వుట్లా శంకర్రావు,వడ్రాణపు మధు, వూట్ల అజయ్, మడిపల్లి గ్రామ నాయకురాలు వెంకట్రావమ్మ తదితరులు పై ఈ కేసు నమోదు కావడం జరిగింది. గత ఎనిమిది సంవత్సరాలుగా ఈ 13 మంది కోర్టుకు తిరుగుతున్నారు.
ఈ కేసును ప్రముఖ న్యాయవాదులు దిరిశాల జగన్మోహన్ రావు, మేడేపల్లి సతీష్ లు వాదించి ఈ కేసును గెలిపించారు. వారికి ఈ సందర్భంగా సిపిఎం నాయకులు ధన్యవాదాలు తెలియజేశారు.

## బీసీ డిక్లరేషన్ అమలు చేయాలంటూ తాసిల్దార్ కు వినతి పత్రం ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు కక్కర్ల దామోదర్ గౌడ్

జనసముద్రం న్యూస్, కోహెడ,
జూలై 22: (కోహెడ ప్రసాదరావు)
కాంగ్రెస్ పార్టీ కామారెడ్డిలో ప్రకటించిన బి సీ డిక్లరేషన్ అమలులో జాప్యం చేయకుండా త్వరితగతిన అమలు చేయాలని సోమవారం తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు.
డిక్లరేషన్ ప్రకటించి చాలా రోజుల గడుస్తున్న అమలుచేయకుండాకాలయాపనచేయడాన్నినిరసన గా బిజెపి రాష్ట్ర ఓబీసీమోర్చా కమిటీ పిలుపుమేరకు బిజెపి ఓబీసీమోర్చా కోహెడ మండల అధ్యక్షుడు కక్కర్ల దామోదర్ గౌడ్ తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం డిప్యూటీ తాసిల్దార్ ఎర్ర దేవేంద్రకు వినతి పత్రం సమర్పించారు.
ఈ సందర్భంగా కక్కర్ల దామోదర్ గౌడ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి లో చేసిన బిసి డిక్లరేషన్ అధికారంలోకి వచ్చిన ఆరు నెలలలోపే కులగణన చేసి బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా బీసీలకు స్థానిక సంస్థల్లో ప్రస్తుతం ఉన్న బీసీ రిజర్వేషన్లు 23 శాతం నుండి 42 శాతానికి పెంచుతామని హామీ ఇచ్చారు ప్రభుత్వ సివిల్ కన్స్ట్రక్షన్ మెయింటెనెన్స్ కాంట్రాక్టులలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామన్నారు గొల్ల కురుమలకు 100 రోజుల్లోనే రెండవ దశ గొర్రెల పంపిణీ కి సంబంధించి రెండు లక్షల రూపాయలు లబ్ధిదారుని ఆకౌంట్లో వేస్తామన్న హామీ మరిచి గొల్ల కురుమలను మోసం చేశారు బీసీ సబ్ ప్లాన్ కు తగిన నిధులు మంజూరు చేసేందుకు మొదటి



అసెంబ్లీ సెషన్ లోనే చట్టబద్ధమైన హోదాతో జ్యోతిరావు పూలే బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటుచేసి ఏడాదికి 20.వేల కోట్ల రూపాయల చొప్పున ఐదేళ్లలో లక్ష కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చి 8 నెలలు గడుస్తున్న నిధుల విషయం పైన ఎటువంటి చర్యలు తీసుకోలేదు ఎంబీసీ కులాలకు ప్రత్యేక సంక్షేమ మంత్రిత్వ శాఖ చేస్తామని ఏర్పాటు చేయలేదు అన్ని బీసీ కులాల సమగ్ర అభివృద్ధికి కార్పొరేషన్లు ఏర్పాటు చేసి బీసీ యువతకు చిరు వ్యాపారాలు నిర్వహించుకునేందుకు మరియు ఉన్నత విద్య కోసం వడ్డీ లేకుండా పూచికత్తు లేకుండా పది లక్షల రుణాలు ఇస్తామని హామీ ఇచ్చి మరిచిపోయారు బీసీ కుటుంబాల యువతకు ర్యాంకుతో సంబంధం లేకుండా మొత్తం ఫీజు రియంబర్స్మెంట్ ఆరు నెలల్లోగా ఇస్తామని ఇవ్వకుండా బీసీ యువతను ఉద్యోగాలకు అర్హత లేకుండా చేస్తున్నారు సమయం గడుస్తున్నప్పటికీ రాష్ట్రంలో ఉన్నటువంటి మత్స్య సంఘాలకు చేప పిల్లల పంపిణీ చేయకుండా, బిడ్లు ఆహ్వానించి 100 కోట్ల రూపాయల వరకు అవినీతికి తెర లేపే ప్రయత్నం చేస్తున్నారు ముదిరాజ్, గంగపుత్ర, గౌడ్, మున్నూరు కాపు, పద్మశాలి, విశ్వకర్మ, రజక వివిధ సామాజిక వర్గాలకు ఇచ్చిన హామీలన్నీ కూడా నెరవేర్చేందుకు ఎటువంటి చర్యలు గాని, కనీసం క్యాబినెట్లో నిర్ణయాలు గాని నేటికి తీసుకోలేదు కాబట్టే ఒకసారి ప్రభుత్వంలో లేనప్పుడు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను గుర్తుచేసేందుకే ఈరోజున రాష్ట్ర వ్యాప్తంగా బిజెపి ఓబీసీమోర్చా కమిటీల నేతృత్వంలో అన్ని తహిసిల్దార్ కార్యాలయాల్లో వినతిపత్రం ఇచ్చే సందర్భంగా కోహెడ తహిసిల్దార్ కార్యాలయంలో పై విషయాలకు తెలియజేస్తూ ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగింది.
ప్రభుత్వం వారం రోజుల్లో పై విషయాల పైన చర్యలు ప్రారంభించకపోతే లక్షల మంది బీసీలతో అన్ని కలెక్టరేట్ల ముందు ధర్నాలు నిరసనలు దీక్షలు చేపడుతామని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ ప్రధానకార్యదర్శి పిల్లి నర్సయ్య గౌడ్, బిజెపి మండల పార్టీ ఉపాధ్యక్షులు ఖమ్మం సతీష్, బొమ్మగాని శివకుమార్ గౌడ్, బిజెపి సీనియర్ నాయకుడు బినావేని లక్ష్మణ్ యాదవ్, బిజెపి ఓబీసీమోర్చా మండల ప్రధానకార్యదర్శి ఎదులపురం రాజు చారి, మెండే సంతోష్, పార్టీ నాయకులు ముంజ సాగర్ గౌడ్, జాగిరి పర్శరాములు గౌడ్, పిడిశెట్టి తిరుపతి, సంగా మహేష్, పాలకొండ సాగర్ తదితరులున్నారు.

## డప్పును పక్కన పెట్టి బుక్కు తో భవిష్యత్తు ను మార్చుకొండి. విజ్ఞాన సమాజానికి బుక్కులే దిక్సూచులు.

జనసముద్రం జమ్మికుంట
(టౌన్) న్యూస్ ప్రతినిధి: 22 జూలై
ఈ విశ్వమానవీయ ప్రపంచంలో సమ సమాజానికి బుక్కులే దిక్సూచులు. ప్రతిరోజు బుక్కులను అధ్యయనం చేయడం ద్వారా అంధాకారమనే చీకటి తొలగిపోయివిజ్ఞానంఅనే వెలుతురుని చూపుతాయని మేధావి వర్గాలు, సామాజిక విశ్లేషకులు తమ తమ అభిప్రాయాలను వెల్లడిస్తున్నారు.
ఆధునిక, సాంకేతిక విజ్ఞాన యుగంలో కూడా గ్రామాలలో కట్టుబాట్ల తో ఈ డప్పు వాయిద్యాన్ని వాయిస్తూనే ఉన్నారు. ఆయా గ్రామాలలో వంతుల వారీగా పెద్దమనిషితనం చేస్తూ..
ఈ వాడ నాది, ఆ వాడ నీది అంటూనే డప్పుతో, గజ్జెతో శవాల మీద పడే ధనరాశులకు ఆశపడి తమ బ్రతుకులను అంధాకారం చేసుకుంటూనే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రపంచ మేధావి,



భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఓటుతో పాటుగా ఒక గొప్ప రాజ్యాంగం అనే గిఫ్ట్ ను భారతదేశానికి అందించిన విషయం తెలిసిందే. డప్పును, గజ్జె ను ఏ మాత్రం ఇవ్వకుండా బుక్కును మాత్రమే అందించిన గొప్ప మహోన్నతుడు బి.ఆర్.అంబేద్కర్.ఆయన కన్న కళలను సాకారం చేయాలి. ఆయన చూపిన మార్గంలో నేటి యువత నడుచుకోవాలి.ఈ విషయాన్ని ఆయా గ్రామాలలోని యువత గ్రహించి బుక్కులు చేతబట్టి పాఠశాలల వైపు దృష్టి మళ్లించి, చదువుపై నిమగ్నమయ్యేలా తల్లిదండ్రులు ప్రత్యేక చొరవ తీసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.ఆ డప్పు కు, ఆ సాంప్రదాయానికి స్వస్తి పలికి బుక్కులను చేతబడితేనే బ్రతుకులు మారే అవకాశాలు మెండుగా ఉంటాయి. డప్పు అనేది ఆ ఒక్కరోజు మాత్రమే పూట నింపుతుంది.కానీ బుక్కు మాత్రం భవిష్యత్తునే మార్చేస్తుంది. ఆ బుక్ లోని జ్ఞానాన్ని అందించేదే గురువు. గురువు అంటే జ్ఞానం. గురువు లేని విద్య గుడ్డి విద్య. ఆధునిక యుగంలో విజ్ఞాన సముపార్జన కోసం మరోచోట విజ్ఞానం సంపాదించుకొని అది విద్యార్థులకు అందించేదే గురువు. జ్ఞాన బోధకుడు, విజ్ఞాన జ్యోతి అని మేధావి వర్గాలు,సామాజిక విశ్లేషకులు అభివర్ణించారు.

## ఉత్తమ బోధనతోనే ఉపాధ్యాయులకు గుర్తింపు ఎంఈఓ వెంకటేశ్వరరావు

కామేపల్లి, జనసముద్రం జులై 22:
ఉత్తమ బోధనతోనే ఉపాధ్యాయులకు గుర్తింపు
ఉత్తమ బోధనతోనే ఉపాధ్యాయులకు గుర్తింపు వస్తుందని ఎంఈఓ వెంకటేశ్వరరావు అన్నారు. గోవింద్రాల,జెడ్ పి హెచ్ ఎస్ కాంప్లెక్స్ పరిధిలో ఇటీవల బదిలీపై వెళ్లిన పలువురు ఉపాధ్యాయులను శాలవాలు పూలమాలలతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు.
హెచ్ఎం నాగేశ్వరావు, వివిధ ఉపాధ్యాయ సంఘం నేతలు కొండి కుమారస్వామి, జి శ్రీనివాసరావు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## సైబర్ నేరాలపై అవగాహన సదస్సు ఏర్పరిచిన మధిర టౌన్ ఎస్ఐ సంధ్య



జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర జూలై 22
ఆర్ వి కాంప్లెక్స్ నుండి వైయస్సార్ సెంటర్ వరకు కాలినడక నడుస్తూ ప్రతి ఒక్క షాపు యజమానులు సీసీ కెమెరాలు పెట్టాలని, ప్రతి ఒక్క షాపు యజమాని బైక్ ని హ్యాండిల్ లాక్ చేసుకోవాలని, మీ షాప్ కు వచ్చిన కస్టమర్లకు కూడా బైకులకు హ్యాండిల్ లాక్ చేసుకోమని, అలాగే అపరిచిత వ్యక్తులు ఎవరైనా మీ షాపులకు వస్తే వెంటనే పోలీస్ వారికి తెలియచేయాలని షాపు యజమానులతో మాట్లాడి చెప్పడం జరిగింది. అలాగే రోడ్డుకు అడ్డంగా మోటార్ సైకిల్ పెట్టరాదని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ప్రజలకు అవగాహన కల్పించి మన ద్వారా మరొకరికి ఇబ్బంది కలగకూడదనే ఆలోచనతో,తప్పనిసరిగాప్రతిఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిందేనని తెలియజేసినారు

## చొప్పదండి ఎస్సైగా జి.అనూష భాధ్యతల స్వీకరణ

చొప్పదండి(జనసముద్రం న్యూస్):
కరీంనగర్ కమీషనరేట్ పరిధిలో పనిచేస్తున్న 11మంది ఎస్సైలను బదిలీ చేస్తూ గత శుక్రవారం నాడు కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్ ఉత్తర్వులు జారీ చేసిన విషయం విధితమే. కాగా ఈ బదిలీల్లో భాగంగా కరీంనగర్ రూరల్ సబ్ డివిజన్ పరిధిలోగల చొప్పదండిపోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న ఎస్సై ఉపేంద్రచారి బదిలీ కాగా ఆయన స్థానంలో 2018 బ్యాచ్ కు చెందిన జి.అనూష చొప్పదండి పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా ఆదివారం నాడు బాధ్యతలు స్వీకరించారు. గతంలో రామడుగు ఎస్సైగా చేసి అనంతరం రామగుండం కమీషనరేట్ కు బదిలీపై వెళ్లిన ఆమె ఇటీవలే కరీంనగర్



కమీషనరేట్ కు బదిలీ పై వచ్చారు.

## ఉపాధ్యాయుల ఆత్మీయ వీడ్కోలు సమావేశం



జూలై 22 (జనసముద్రంన్యూస్ చింతపల్లి)
చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామములో ప్రాథమిక పాఠశాలలో గత 13 సంవత్సరాల నుండి విద్యార్థులకు నిజాయతి, నిబద్దత, నిగర్వి, విద్యార్థుల శ్రేయస్సే గురుతర భాద్యతగా భావించి ఎంతో మంది విద్యార్థిని, విద్యార్థుల ఉన్నతికి పాటుపడిన ఉపాధ్యాయురాళ్లు శ్రీలేఖ మరియు విజయలక్ష్మి బదిలీ కావడంతో వేరే ఊరికి పోవుచున్నా సందర్భంగా, గొల్లపల్లి గ్రామ పంచాయతీ తరుపున ఈ రోజు పాఠశాల వద్ద ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది , ఈ కార్యక్రమంలో పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు,వారి తల్లితండ్రులు మరియు గ్రామ పెద్దలు అందరు వచ్చి ఈ సమావేశాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## ప్రజావాణి ద్వారా వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించేలా చర్యలు .

జన్నారం మండల విలేఖరి
జనసముద్రం న్యూస్ జులై 22
మంచిర్యాల జిల్లా ఖానాపూర్ నియోజకవర్గం జన్నారం మండలంలో ప్రజావాణి ద్వారా వచ్చిన సమస్యలను పరిష్కరిస్తున్నామని జన్నారం మండల ఎంపీడీవో శశికళ అన్నారు .సోమవారం మధ్యాహ్నం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించినప్రజావాణి కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు గ్రామాల నుండి వచ్చిన ప్రజలు, అధికారులకు సమస్యలపై దరఖాస్తులను సమర్పించారు ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి



పరిష్కరిస్తామన్నారు ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదులో పాల్గొన్న పిఆర్టియు నాయకులు



జూలై 22(జనసముద్రంన్యూస్ )చింతపల్లి. సభ్యత్వానికి విశేష స్పందన మండల అధ్యక్షుడు వోలీ .సుధీర్ కుమార్ 2024-2025 పి ఆర్ టి యు సభ్యత్వ నమోదు లో భాగం గా సోమవారం వివిధ పాఠశాలలో సభ్యత్వ నమోదు చేయించామని చింతపల్లి పిఆర్టియు మండల అధ్యక్షుడువోలీ .సుధీర్ కుమార్ అన్నారు. ఉపాధ్యాయుల నుండి విశేష స్పందన లభించింది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో ప్రెసిడెంట్ వోలి .సుధీర్ కుమార్, జనరల్ సెక్రటరీ బస్వరాజు .శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు గడ్డం. దేవేందర్ రెడ్డి, నారాయణ రెడ్డి, వాసుదేవరెడ్డి,జగ్రాం, మల్లేశం, లక్ష్మణ్ కుమార్,జిల్లా నాయకులు. కృష్ణారెడ్డి, బి.యాదయ్య, దూపాటి రమేష్ , ఎల్. ఇంద్ర శేకర్ రెడ్డి, మాధవ రెడ్డి, గౌతం బాబు, సి. డి రవికుమార్, బి. సుధీర్ రాజు, నాగవరం. దేవేందర్ రావు, మండల అసోసియేట్ మాతంగి. మల్లికార్జున్ తదితరులు ఉన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram